ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
బుధవారం 1-4-2026 పేజీలు : 16

## మహిళల అభివృద్ధి రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యం

- తెలంగాణ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి

-బాన్సువాడ ఆర్టీసీ బస్టాండ్ లో మహాలక్ష్మి సంబరాల్లో పోచారం



5 పేజీలో...

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించటమే ప్రభుత్వ లక్ష్యం

- డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి

4 పేజీలో...

## ప్రజావాణిలో సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు

2500 ల టిప్పర్ల మొరం దొంగిలించిన వ్యక్తి పై చర్య తీసుకొని, మొరం విలువ ప్రభుత్వ ఖజానాకు జమ చేయుట గురించి........

4 పేజీలో...

# రైతులను ఆదుకోవాలి

### అకాల వర్షానికి తడిసిన మక్కలను కొనుగోలు చేయాలి

### - అకాల వర్షంతో మామిడి, మక్క, వరి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 31 :సిద్దిపేట జిల్లా జిల్లా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ యందు ఆరబోసిన మక్కలు సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షాల ద్వారా తీవ్రంగా నానడం జరిగిందని నానిన మక్కలను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని, మామిడి పిందలు పూత రాలిపోయిందని,చేతికి వచ్చిన వరి పంట నేలవారిందని రైతులకు తీవ్ర అన్యాయం నష్టం జరిగి అకాల వర్షంతో ఆగమైపోయారని రైతులకు న్యాయం చేయాలని బిజెపి కిసాన్ సంఘ్ అధ్యక్షుడు కవ్వ వేణుగోపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి, బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



7 పేజీలో...

# చర్లలో గ్యాస్ సెగ

### కట్టెల పొయ్యి పోయి గ్యాస్ కష్టాలొచ్చాయి

### గంటలు తరబడి నిలబడిన గ్యాస్ సిలిండర్ దొరకడం లేదు

### అధిక ధరలకు అమ్ముతున్నట్లు ఆరోపణలు

చర్ల, మార్చి 31 (విజన్ ఆంధ్ర): ఒకప్పుడు అడవి తల్లి ఒడిలో కట్టెలకు కొదవ లేకుండా, గిరిజన పల్లెలు నిత్యం పొగలు కక్కుతూ కనిపించేవి. కానీ కాలం మారింది. పర్యావరణం, ఆధునికత పేరిట అటవీ గ్రామాల్లో కూడా గ్యాస్ సిలిండర్లు నిత్యావసరంగా మారాయి. అయితే, నేడు అదే గ్యాస్ సిలిండర్ సామాన్యుడికి చుక్కలు చూపిస్తోంది. అంతర్జాతీయ యుద్ధ పరిణామాలు ఒకవైపు, స్థానిక డీలర్ల నిర్లక్ష్యం మరోవైపు కలిసి చర్ల మండల ప్రజలను రోడ్డున పడేస్తున్నాయి.



15 పేజీలో...

## బర్రె అడ్డు... అదుపుతప్పిన ఆటో నలుగురికి గాయాలు

దౌల్తాబాద్,మార్చి 31(విజన్ ఆంధ్ర): దౌల్తాబాద్ మండలంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని నలుగురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. మండలంలోని కోనాయిపల్లి గ్రామానికి చెందిన బక్కోల ఎల్లం (38), వనజ (38), అలాగే దౌల్తాబాద్‌కు చెందిన సిలివేరి నాగరాజు (36), సిలివేరి నవీన్ (33) గజ్వేల్‌లోని కావేరి సీడ్స్ కంపెనీలో పనిచేస్తున్నారు. ప్రతిరోజూలానే కోనాయిపల్లి నుంచి గజ్వేల్‌కు ఆటోలో వెళ్లే క్రమంలో మంగళవారం ఉదయం ప్రమాదం జరిగింది. శేరిపల్లి గ్రామ శివారులోని మూల మలుపు వద్ద ఒక్కసారిగా బర్రె రోడ్డుపైకి రావడంతో డ్రైవర్ దాన్ని తప్పించబోయి ఆటోపై నియంత్రణ కోల్పోయాడు. దీంతో ఆటో రోడ్డుపక్కనున్న పొలంలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న నలుగురికి స్వల్ప గాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. దౌల్తాబాద్ 108 అంబులెన్స్ సిబ్బంది టెక్నీషియన్ భాను ప్రకాష్, పైలట్ డి. నర్సింహులు సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారికి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం వారిని గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# ప్రతి విద్యార్థి బాధ్యతాయుతమైన పౌరుడుగా ఎదగాలి

## ....డిఎస్పి ఆదినారాయణ



కొత్తగూడెం చుంచుపల్లి మార్చి 31 (విజన్ ఆంధ్ర) కొత్తగూడెం లోని స్థానిక రాంనగర్ లోని ఎస్ఆర్ డీజీ పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కొత్తగూడెం డి.ఎస్.పి ఆదినారాయణ విచ్చేశారు.అయన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సమాజంపై బాధ్యతాయుతమైన పౌరుడుగా ఎదగాలని ఆకాంక్షించారు.నేటి సమాజంలో పెరిగిపోతున్న అవినీతి,డ్రగ్స్ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కలిగించే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.సమాజ ఎదుగుదలలో ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా నడుచుకోవాలని ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించాలని,మన చుట్టుపక్కల జరుగుతున్న అవినీతిపై జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులు ఎంతోమందికి మార్గదర్శకులుగా ఎదగాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు రోడ్డు వారోత్సవాల లో భాగంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,ఎస్ ఆర్ కొత్తగూడెం జోనల్ ఇంచార్జ్ సతీష్,చుంచుపల్లి ఎస్సై రవికుమార్ ఎస్ఆర్ డిజి ప్రిన్సిపల్ తిరుమల్ రెడ్డి,ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ సూపర్డెంట్ అధికారికి వినతి పత్రం



టేకులపల్లి విజన్ ఆంధ్ర మార్చి 31 : సేవాలాల్ సేన రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారావత్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ మద్యం వ్యాపారులు సిండికేట్లుగా మారి మద్యం ప్రియులపై అధిక భారం మోపుతున్నారని గత కొన్ని సంవత్సరాలుగా మద్యం వ్యాపారంలో కోట్ల రూపాయలకు ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎక్సైజ్ శాఖ నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయని వీటిని నియంత్రించాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో వైన్స్ నిర్వాహకుల బెల్టు షాపు యజమాలు ఆగడాలు హద్దు అదుపు లేకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వైన్స్ షాపు యజమానులు సిండికేట్ దందాకు కొత్త శ్రీకారం చుట్టారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ముఖ్యంగా టేకులపల్లి, ఇల్లందు, కొత్తగూడెం, సుజాతనగర్, జూలూరుపాడు, పాల్వంచ, చంద్రుగొండ, ములకలపల్లి మండలాలలో కోటర్ పైన 30 రూపాయల నుంచి 60 రూపాయల వరకు అధిక ధరలతో బెల్టు షాపుల విక్రయిస్తున్నారని సమాచారం. వైన్ షాప్ లో దొరకని మద్యం బెల్టు షాపుల్లో ప్రత్యక్షమవుతున్నాయని అన్నారు.ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు బెల్టు షాపులకు విక్రయిస్తున్న మందు బాబులకు జేబులకు గుల్లా చేస్తున్నారు చేసేది ఏది లేక ఎవరికి చెప్పుకోవాలో తెలియక వారు నిర్ణయించిన ధరలు చెల్లించి మద్యం కొనుగోలు చేస్తున్నారు అన్నారు. ఎక్స్ఛేంజ్ శాఖ చట్టప్రకారం ఎమ్మార్పీ ధరలకు విక్రయించాల్సిన మద్య బాటిల్లపై 30 రూపాయల నుంచి 60 రూపాయల వరకు అదనంగా సొమ్ము చేసుకుంటున్నారు అసలు ప్రభుత్వం బెల్ట్ షాపులు లేకుండా ఉండాలని చేస్తున్న నేపథ్యంలో ఎక్స్ఛేంజ్ శాఖ అధికారులు ఈ యొక్క మద్యం దందాకు సహకరిస్తున్నారు. అనుమానాలకు దారితీస్తుంది ఇప్పటికైనా జిల్లా యంత్రాంగము ఈ అంశంపై దృష్టి సారించారని తమరి కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో సేవలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షుడు బట్టు హుస్సేన్ నాయక్, గుగులోతు బాలు నాయక్, ప్రసాద్ నాయక్, టేకులపల్లి మండలాధ్యక్షుడు భూక్య దేవి సింగ్ నాయక్, శంకర్ నాయక్, హతిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మర్పల్లిలో విద్యుత్ సంక్షోభం

## ఏఈ నిర్లక్ష్యంతో విద్యుత్ అంతరాయం తీవ్రం?

మర్పల్లి మార్చ్ 31(విజన్ ఆంధ్ర) :వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలో విద్యుత్ సమస్య రోజురోజుకు తీవ్రమవుతోంది. వేసవికాలం రాకతో విద్యుత్ వినియోగం పెరుగుతుందని ముందుగానే అంచనా వేసి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోవడం వల్ల చిన్నపిల్లలు, వృద్ధులు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారు. సోమవారం రాత్రి గంటల తరబడి విద్యుత్తు లేదు అదేవిధంగా చిటికీమాటికీ కరెంటు వచ్చి పోతుండడంతో ప్రజలు సతమతమయ్యారు.మర్పల్లి మండల కేంద్రంలో విద్యుత్ సమస్యకు విద్యుత్ శాఖ ఏఈ నిర్లక్ష్యమే ప్రధాన కారణమని ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. విధులను సక్రమంగా నిర్వహించకపోవడం, ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్ల మండలంలో తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వేసవికాలంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండడంతో విద్యుత్ లేకపోవడం ప్రజలకు నిద్ర లేకుండా చేస్తోంది. పలు కాలనీల్లో తరచూ పవర్ కట్‌లు ఉండటంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముందస్తు ప్రణాళికలు లేకపోవడం, లోపాలను సరిచేయడంలో ఆలస్యం కారణంగా సమస్య మరింత పెరుగుతోంది.ఇప్పటికైనా సంబంధిత ఏఈ తన విధులను బాధ్యతగా నిర్వహించి, మండలంలో విద్యుత్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అవసరమైన మరమ్మతులు, నిర్వహణ పనులు వెంటనే చేపట్టి నిరంతర విద్యుత్ సరఫరా కల్పించాలని కోరుతున్నారు.

# పాలకులు స్పందించాలి...



విజన్ ఆంధ (శంకరపట్నం మార్చి 31) పాలకులు స్పందించాలని మేధావులు, గ్రామస్తులు కోరుచున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడారు. కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం, చింతలపల్లె లో ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత, పేద ,బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, దివంగత మహానేత భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం, బి ఆర్ఎస్ నాటి ఎమ్మెల్యే, నేటి మాజీ రసమయి బాలకిషన్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో గ్రామంలో విగ్రహాలను నెలకొల్పారు. నేటికీ మహనీయుల విగ్రహాలు ఆవిష్కరానికి నోచుకోకపోవడంతో శిథిల వ్యవస్థకు చేరుతున్నాయని, మేధావులు ప్రజాసంఘాల నాయకులు సామాజికవేత్తలు దళిత సంఘాల నాయకులు ఇప్పటికైన ప్రస్తుత ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ప్రత్యేక చొరవ తీసుకొని మహనీయుల విగ్రహాలను ప్రారంభోత్సవం చేయాలని కోరుచున్నారు.

# బద్రి గూడెం గ్రామంలో అంగన్వాడి కేంద్రాల,ఎస్ హెచ్ జీ భవన నిర్మాణం ప్రారంభం

## - వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా కు గ్రామ ప్రజలు అభినందనలు

చౌటకూర్ మార్చి 31( విజన్ ఆంధ్ర) : చౌటకూర్ మండల పరిధిలోని బద్రి గూడెం, మరియు శేరిరామిరెడ్డి గూడెం గ్రామలలో ఎస్ హెచ్ జీ స్వయం సహాయక సంఘం) బిల్డింగ్ మరియు అంగన్వాడి కేంద్రం నిర్మించడం జరుగుతుంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భాస్కర్ మాట్లాడుతూ, గ్రామ అభివృధికి మహిళలు ముందుండాలి అని ఎస్ హెచ్ జీ బిల్డింగు మరియు 0–5 సంవత్సరాల పిల్లలకి , గర్భిణీ స్త్రీలు, బాలింతలు పౌష్టికాహారం అందించడానికి అంగన్వాడి కేంద్రం మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అందోల్ నియోజకవర్గ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా కు బద్రి గూడ గ్రామపంచాయతీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సర్పంచ్ గ్రామంలో ఉన్న అన్ని గుంతలు గుంతలుగా వున్నా స్థలం లో మొరం పోసి సదును చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సర్పంచ్‌గా గెలిచిన కొద్ది రోజుల్లోనే తన వంతు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నాను. గ్రామంలో ప్రజలు దోమల బాధతో రోగాల బారి నుండి కాపాడడానికి దోమల మందు పిచికారి చేయించడం జరిగింది. అలాగే, మురికి కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించి ఈ సమస్యలకు విముక్తి కల్పించారు. గతంలో మొత్తం గ్రామంలో మురికి కుంటలు, గుంతలు ఉండేవి. ఇప్పుడు సర్పంచ్ భాస్కర్ తన సాయంతో అవి అన్నీ మొరం పోసి సమతలం చేశారు. గ్రామ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్, ఉప సర్పంచ్ చింత చంద్రయ్య, వార్డు సభ్యులు వినయ్ , ఆంజనేయులు, మురళి,సంతోష, జనార్ధన్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


## సర్టిఫికెట్లు పోయినవి

పోకల అఖిల తండ్రి చంద్రశేఖర్ పెన్ పహాడ్ మండలం మహమ్మదాపురం గ్రామానికి చెందిన నేను ఈనెల 21వ తేదీన సాయంత్రం వేల ద్విచక్ర వాహనంపై మహ్మదాపురం నుండి పెన్ పహాడ్ వెళ్లే మార్గంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ ఇతర విద్యా సర్టిఫికెట్లు పోయినవి ఎవరికైనా ఈ సర్టిఫికెట్ ల ఆచూకీ తెలిస్తే చెప్పగలరని నా యొక్క మనవి ఫోన్ నెంబర్ 9948459941


# న్యాయవాదులకు రక్షణ చట్టం హర్షనీయం

## బిసి సంక్షేమ సంఘం మండల ఇంచార్జీ జక్కం రాజేందర్



మల్హర్, మార్చి 31 విజన్ ఆంధ్ర : న్యాయవాదుల రక్షణ చట్టం బిల్లును తెలంగాణ శాసనసభ ఆమోదించడం పట్ల బిసి సంక్షేమ సంఘం మల్హర్ రావు మండల ఇంచార్జి జక్కం రాజేందర్ మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదుల భద్రత,గౌరవాన్ని కాపాడేందుకు ఈ చట్టం ఎంతో దోహద పడుతుందని అన్నారు. న్యాయవాదుల పై జరుగుతున్న దాడులు అరికట్టేందుకు వారి రక్షణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బిల్లు తీసుకువచ్చి అసెంబ్లీలో ఆమోదించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కోడేరు లో మెడికల్ క్యాంప్ ను ప్రారంభించిన గ్రామ సర్పంచ్



కోడేరు మార్చి 31 (విజన్ ఆంధ్ర) మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ క్యాంపును ప్రారంభించిన కోడేరు గ్రామ సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్య అధికారి ( డి ఎం ఎచ్ ఓ) రవి నాయక్.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి. మాట్లాడుతూ కోడేరు ప్రజలకు ఆస్పత్రిలో 24 గంటలు డాక్టర్లు అందుబాటులో ఉండాలని డిఎంఎచ్ఓ రవి నాయక్ కోరడం జరిగింది.

అంతేకాకుండా ప్రజలకు ఈ రోజు సాయంకాలం వరకు డాక్టర్స్ అందుబాటులో ఉంటారు అందరూ జాగ్రత్తగా చూపించుకోవాలని వారికి సర్పంచ్ ప్రజలను కోరారు.

అదేవిధంగా గ్రామ సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి డిఎంఎచ్ఓ రవి నాయక్ ని సాలువ కప్పి సన్మానించారు. అడిగిన వెంటనే కోడేరు మండల కేంద్రంలో మెడికల్ క్యాంప్ ను ఏర్పాటు చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ వైద్యాధికారి రవి నాయక్ సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి ని శాలువ కప్పి అంభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మాసయ్య, వార్డు సభ్యులు,, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రాధాన్యం: ఎమ్మెల్యే వివేకానంద్ హామీ



కుత్బుల్లాపూర్, మార్చి 31 (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రజల శ్రేయస్సు, అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నామని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ తెలిపారు. మంగళవారం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల

## ఎమ్మెల్యే కెపి. వివేకానంద్‌ను కలిసి వినతులు, ఆహ్వానాలు అందజేసిన ప్రజాప్రతినిధులు -- సమస్యల పరిష్కారానికి హామీ

సభ్యులు, మహిళా నాయకులు, అభిమానులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు సమర్పించారు. వారి సమస్యలు, అభ్యర్థనలు శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే వివేకానంద్, వాటిపై సానుకూలంగా స్పందిస్తూ సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కొలన్ హన్మంత్ రెడ్డి

## అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు ఆర్థిక సహాయం... కాంగ్రెస్ ప్రభుత్వ సేవలపై ప్రశంసలు



కుత్బుల్లాపూర్, మార్చి 31 (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందింది. కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ఈ సహాయం మంజూరు చేయించబడింది. ఈ సందర్భంగా బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నిజాంపేట్‌కు చెందిన విజయ ఏనుగులుకు రూ.19,000, బాచుపల్లి వాసులైన వాసుదేవ రెడ్డి పోలీస్, రాజేశ్వర్ రెడ్డి అడ్డు వారికి తలా రూ.60,000, పోచారం కీర్తికి రూ.44,500, సూరారం వాసి యలం వినోదాకు రూ.60,000 చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు పెద్ద మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 130వ డివిజన్ అధ్యక్షుడు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ నాయకులు రాంచందర్, నర్సింహా గౌడ్, కొలన్ జీవం రెడ్డి, సీతారామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బల్ రెడ్డి, లక్ష్మణ్, పోచారం ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సాదుల నగర్ గ్రామంలో ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

విజన్ ఆంధ్ర హత్నూర హత్నూర మండల పరిధిలోని సదుల నగర్ గ్రామంలో మంగళవారం నాడు హనుమాన్ జయంతిని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం భజన కీర్తనలు మారుమోగాయి ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సదుల నగర్ శ్రీ హనుమాన్ జయంతి పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం తో హనుమాన్ రాలి నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆంజనేయ స్వామి దగ్గర హనుమాన్ జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు అందరు కలిసి నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు

# అగ్నిప్రమాద బాధితుడికి అండగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

## విద్యుత్ షాక్‌తో దగ్ధమైన "క్రియేటివ్ ఈవెంట్స్" గోదాము పరిశీలన -- నష్టాన్ని అంచనా వేసి సహాయం చేస్తామని హామీ



ప్రమాదంలో భారీ ఆస్తి నష్టం వాటిల్లిన నేపథ్యంలో ఘటన స్థలాన్ని పరిశీలించి బాధితుడు, ఈవెంట్స్ నిర్వాహకుడు వన్మాల రాకేష్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రమాదవశాత్తు జరిగిన ఈ ఘటనలో గోదాములోని ఆస్తి పూర్తిగా దగ్ధమైందని, నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి బాధితుడికి అవసరమైన సహాయాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యుత్ భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇమ్రాన్ బేగ్, తెలంగాణ సాయి, సుంకరి చందు, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, దూలప్ప, చంద్రశేఖర్ గౌడ్, ఉపేందర్, ఆంజనేయులు, బోయిని మహేష్, సుంకరి శివ, రాములు గౌడ్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, సంగమేష్, హమీద్, శ్రవణ్, సయ్యద్ రంజాన్, ప్రసాద్, జునైద్, శివా నాయక్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# వీర్లపల్లిలో 'భూ భారతి' రీ-సర్వే ప్రారంభం

## - ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సరిహద్దు తగాదాల కు చెక్

## - తహశీల్దార్ పురుషోత్తం

మర్పల్లి, మార్చ్ 31 (విజన్ ఆంధ్ర): వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోని వీర్లపల్లి గ్రామంలో భూ భారతి (రీ-సర్వే) కార్యక్రమం మంగళవారం మండల తహసిల్దార్ పురుషోత్తం సర్వే ప్రక్రియను ప్రజా ప్రతినిధులు గ్రామ సర్పంచ్ సమక్షంలో అధికారికంగా ప్రారంభించారు.?ఈ సందర్భంగా తహసిల్దార్ పురుషోత్తం మాట్లాడుతూ, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూములను రీ-సర్వే చేయడం వల్ల రైతులకు తమ భూములపై పూర్తిస్థాయిలో హక్కులు లభిస్తాయని పేర్కొన్నారు. గతంలో ఉన్న భూ వివాదాలను శాశ్వతంగా పరిష్కరించి, ప్రతి గుంట భూమికి పక్కాగా హద్దులు నిర్ణయించడమే ఈ సర్వే ప్రధాన ఉద్దేశమని ఆయన వివరించారు. డ్రోన్లు మరియు ఉూా పరికరాల ద్వారా భూమిని అత్యంత కచ్చితత్వంతో కొలవడం జరుగుతుందన్నారు.?సర్వే అనంతరం రైతులకు అప్‌డేట్ చేసిన కొత్త మ్యాపులు మరియు డిజిటల్ భూ రికార్డులను అందజేస్తారనీ స్పష్టం చేశారు.?ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సరిహద్దు తగాదాలను ఈ ప్రక్రియ ద్వారా సామరస్యంగా పరిష్కరించుకోవచ్చ నీ సూచించారు. ?రైతులు ఈ సర్వే బృందానికి పూర్తి సహకారం అందించి, తమ భూ రికార్డులను సరిచేసుకోవాలని తహసిల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చుక్కారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్, సీనియర్ నాయకులు సుభాష్ యాదవ్ దివాకర్,రెవెన్యూ సిబ్బంది, సర్వే అధికారులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు



## 2500 ల టిప్పర్ల మొరం దొంగిలించిన వ్యక్తి పై చర్య తీసుకొని, మొరం విలువ ప్రభుత్వ ఖజానాకు జమ చేయుట గురించి........

బాన్సువాడ మార్చి 31 (విజన్ ఆంధ్ర). ప్రజావాణిలో సోమవారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు. 2500 టిప్పర్ల మొరం దొంగలించిన వ్యక్తిపై చర్య తీసుకొని అట్టి మొరం విలువ ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని అమృతం సాయి గౌడ్, నివాసము బొప్పాస్పల్లి, నసురుల్లాబాద్ మండలం అను నేను బొప్పాస్పల్లి శివార్లు లో గల అమృతం గండి వీర హనుమాన్ కొండ పక్కన ఉత్తర దిక్కున జల లింగం రోడ్డు పక్కన ఉన్నందున దుమ్ము ధూళి పడి భక్తుల మనోభావం దెబ్బతింటున్నందున ఈ నెల 27 న నసురుల్లాబాద్ తాసిల్దార్ కి రోడ్డు కొరకైవి మొరం తొలగించి రోడ్డు వేయడానికి దరఖాస్తు చేసుకున్నాను. ఈ దరఖాస్తును అణువుగా తీసుకొని తగిలేపల్లి కృష్ణారెడ్డి ఇట్టి మొరం తీసుకెళ్లి శివలింగం పక్కనుండి రోడ్డు వేస్తానని ఒప్పుకొని 28/3 సర్వేనెంబర్ లో కాల్వ ఉన్నందున కాల్వకు సిమెంట్ పైపులు వేసుకుంటానని చెప్పి సిమెంట్ పైపులు వేసి దానిపై రోడ్డు వేసి మొరం తోలుడు ప్రారంభించారు. ఎక్సైజ్ లైసెన్స విషయంలో 18 రోజులు రాణి సమయంలో వీర హనుమాన్ కొండకు 200 జెసిబి తో 2500 టిప్పర్ల మొరం తీసుకొని బరంగేడిగి లో కొత్తగా నిర్మిస్తున్న రైస్ మిల్ కు మొరం ను తరలించారు. నేను వచ్చేసరికి శివలింగం పక్కన రోడ్డు వేయకుండా ఇచ్చిన ఒప్పందం ప్రకారం మొరం ఇతరులకు తరలించి అన్యాయం చేయడం జరిగింది. ఇందులో రాజకీయ నాయకుల అండదండలతో విచ్చలవిడిగా రౌడిజం చేస్తూ ఈనెల 26న పట్టపగలు రోడ్డును తోవ్వేసి సిమెంటు పైపులను దొంగిలించినట్లు ఫిర్యాదులు పేర్కొన్నారు. నసురుల్లాబాద్ పోలీస్టేషన్లో ఫిర్యాదు చేసిన వీర హనుమాన్ కొండ నుండి అక్రమంగా 2500 టిప్పర్ల మొరంను తరలించిన కృష్ణారెడ్డి , భరింగేడిది రైస్ మిల్ కు తరలించిన మరో విలువ జమచేసి ప్రభుత్వ ఖజానాకు జమ చేయవలసిందిగా సబ్ కలెక్టర్ ఫిర్యాదు లో పేర్కొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పెద్ద రథోత్సవం...

- రామ నామస్మరణంతో మారుమోగిన అయోధ్య నగర్ గుట్ట
- స్వామివారి రథోత్సవానికి భారీగా హాజరైన భక్తులు..
- లక్షలాదిగా తరలివచ్చిన రామ భక్తులు...
- డీజే చప్పుళ్లతో శ్రీరాముని విగ్రహం ఊరేగింపు...
- పటిష్ట బందోబస్తు మధ్యన పెద్దలతోత్సవం ఉత్సవం ఊరేగింపు



చారకొండ,మార్చి31(విజన్ఆంధ్ర): మండల పరిధిలోని శిరసనగండ్ల గ్రామంలోని అయోధ్య నగర్ (గుట్ట ) పై వెలసి అపరా భద్రాద్రిగా పేరుగాంచిన సీతారామచంద్రస్వామి పెద్ద రథోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా ముగిసింది. బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం తెల్లవారుజామున అంగరంగ వైభవంగా రథోత్సవాన్ని నిర్వహించారు. డీజే లను ఏర్పాటు చేసి యువకులు డాన్సులు నృత్యాలతో అలరించారు. రంగురంగుల డిజిటల్ ఎల్ఈడి దీపాలతో అమర్చిన రంగురంగుల పూల మాలలతో లైటింగ్ వెలుగులతో రథం ముందుకు కదిలింది. ఆలయం నుంచి ప్రారంభమైన రథోత్సవం శివాలయం పోచమ్మ అమ్మవారి ఆలయం వద్దకు కన్నుల పండుగగా కొనసాగింది. ఆలయాల వద్ద ప్రధాన అర్చకుడు లక్ష్మణ్ శర్మ వేదమంత్రాలతో పూజలు నిర్వహించి స్వామివారికి హారతినిచ్చారు. రథాన్ని లాగేందుకు యువకులు ఆసక్తిని చూపించగా, బాణా సంచికలు కాలుస్తూ రథం ముందుకు నడిపించారు. రథోత్సవం ఊరేగింపు జరుగుతున్న సమయంలో జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ రామ నామస్మరణంతో మారుమోగింది. కన్నుల పండుగగా తాగిన ఈ రథోత్సవాన్ని లక్షలాదిమంది భక్తులు తిలకరించి తన్మయత్వం పొందారు. శిరసనగండ్ల గ్రామం నుండి పది అడుగుల ఎత్తైన రాముని విగ్రహాన్ని డీజే చప్పుడుతో ఊరేగింపుగా గుట్ట పైకి తీసుకొచ్చారు. అయోధ్య నగర్ గుట్టపై సీతారాముల బ్రహ్మోత్సవాలలో భాగంగా జరిగిన రథోత్సవాన్ని తిలకరించేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి గాక ఉమ్మడి మహబూబ్ నగర్,నల్గొండ,రంగారెడ్డి,జిల్లాల నుంచి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించటమే ప్రభుత్వ లక్ష్యం

## -- డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి

మహబూబ్ నగర్ అర్బన్ మార్చి 31 విజన్ ఆంధ్ర : ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి అన్నారు . మంగళవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కార్పొరేషన్ పరిధిలోని 10వ డివిజన్ లో నిర్వహించిన వైద్య శిబిరాన్ని అయన ప్రారంభించారు . ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ. గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు మహిళలకు అవసరమైన వైద్య పరీక్షలు, చికిత్సలు అందిస్తు ఆరోగ్యంపై అవగాహన సేవలను ఒకే వేదికపై అందిస్తామని అన్నారు.

ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఆరోగ్య సేవలను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని, వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం, ఆరోగ్యంపై ప్రజల్లో చైతన్యం చేయాలని ,ప్రతి కుటుంబం ఆరోగ్యవంతంగా ఉండాలని, సమాజంలో ఆరోగ్య భద్రతను బలపరచడమే ఈ కార్యక్రమంతో సాధించాలనేది ప్రభుత్వ సంకల్పం ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు రమేష్ బాబు, కిషన్ నాయక్, రఘు, నాయకులు మైత్రి యాదయ్య, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా 'ఎఫ్ఎల్ఎస్' సర్వే

## -ట్యాబ్‌లలో విద్యార్థుల సామర్థ్యాల నమోదు



గాదిగూడ, మార్చి 31(విజన్ ఆంధ్ర):ప్రాథమిక స్థాయి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను అంచనా వేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నేషనల్ ఫౌండేషన్ ఆఫ్ లెర్నింగ్ స్టడీ (ఎఫ్ఎల్ఎస్) సర్వే ఆదిలాబాద్ జిల్లాలో ఉత్సాహంగా సాగుతోంది. ఇందులో భాగంగా సోమవారం,మంగళవారం రెండు రోజుల పాటు గాదిగూడ మండల కేంద్రంలోని దాబా (బి) మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపిపిఎస్)లో మూడో తరగతి విద్యార్థులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. గతంలో పెన్ను,పేపర్ ద్వారా జరిగే ఈ ప్రక్రియను ఇప్పుడు మరింత పారదర్శకంగా మార్చారు. విద్యార్థుల సామర్థ్యాలను నేరుగా ట్యాబ్‌లలోనే నమోదు చేయడం ఈ సర్వే ప్రత్యేకత ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన 21 పాఠశాలల్లో ఈ సర్వే కొనసాగుతోంది. ఈ సర్వే నిర్వహణ కోసం 'ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు'గా డైట్ (ఙ×జు) ఛాత్రోపాధ్యాయులను నియమించారు. వీరు విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారి అభ్యసన నైపుణ్యాలను పరీక్షించారు. సర్వే ప్రక్రియలో ఎక్కడా పొరపాట్లు జరగకుండా,అత్యంత పారదర్శకత కోసం ప్రతి విభాగాన్ని వీడియో చిత్రీకరణ చేయడం విశేషం. ఈ సర్వే ద్వారా వచ్చిన ఫలితాల ఆధారంగా విద్యార్థుల కనీస భాషా నైపుణ్యాలు,గణిత సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు భవిష్యత్తులో విద్యా ప్రణాళికలు రూపొందించనున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# కొండగట్టులో రేపటి నుంచి 'చిన్న జయంతి' ఉత్సవాలు ఆర్జిత సేవలు రద్దు

మల్యాల, మార్చి 31 (విజన్ ఆంధ్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో ఏప్రిల్ 1 నుండి 3 వరకు జరగనున్న శ్రీ స్వామి వారి చిన్న జయంతి ఉత్సవాల దృష్ట్యా ఆలయ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉత్సవాల సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ మూడు రోజుల పాటు పలు సేవల్లో మార్పులు చేశారు. తేదీ ఏప్రిల్ 01, 2026 నుండి ఏప్రిల్ 03, 2026 వరకు. సేవల నిలిపివేత: భక్తుల రద్దీ కారణంగా ఈ మూడు రోజుల పాటు అన్ని రకాల ఆర్జిత సేవలను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. భక్తుల సౌకర్యార్థం కేవలం కేశఖండన, మాల విరమణ మరియు ప్రత్యేక దర్శన సేవలు మాత్రమే కొనసాగుతాయి. ఏప్రిల్ 04వ తేదీ నుండి యధావిధిగా అన్ని ఆర్జిత సేవలు పునఃప్రారంభం అవుతాయి. జయంతి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ వేల సంఖ్యలో దీక్షా స్వాములు మాల విరమణ చేసి స్వామివారిని దర్శించుకుంటారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ ఏర్పాట్లు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి


చౌటకూర్ మార్చి 31( విజన్ ఆంధ్ర) :-చౌటకూర్ మండలం పరిధిలోని సరాఫ్ పల్లి గ్రామ శివారులో సంగారెడ్డి-నాందేడ్, అకోలా 161 జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో కోర్పోలుకు చెందిన కోరబోయిన ఉదయ్ కిరణ్ (24) మృతి చెందారు. ఉదయ్ కిరణ్ తన మోటారు బైక్ పై స్వగ్రానికి వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ఈ విషయం తెలుసుకున్న కొర్పోల్ సర్పంచ్ బచ్చుగూడెం సునీతప్రవీణ్ రెడ్డి, పోలీసు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పుల్కల్ ఎస్ఐ విశ్వజన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన తహసీల్దార్‌గా గుమ్మి రాజశేఖర్ రెడ్డి



పెన్ పహాడ్, మార్చి 31( విజన్ ఆంధ్ర) : మండల నూతన తహసీల్దార్‌గా గుమ్మి రాజశేఖర్ రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ జిల్లా నుండి పదోన్నతిపై బదిలీ అయి వచ్చిన ఆయన, కార్యాలయంలో శాస్త్రోక్తంగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. మండల అభివృద్ధిలో తనవంతు సహకారం అందిస్తానని, ప్రజలకు రెవెన్యూ సేవలను పారదర్శకంగా, వేగంగా చేరవేస్తానని స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఇక్కడ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన ధరావత్ లాలూ నాయక్ సూర్యాపేటకు బదిలీ అయ్యారు. పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే నూతన తహసీల్దార్ తన కార్యాచరణను ప్రారంభించారు. మండలంలోని గ్రామ పాలన అధికారులు, కార్యాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి, మండలంలోని రెవెన్యూ అంశాలపై సమీక్ష జరిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని ఈ సందర్భంగా ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బి.జె.పి పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా డా. వై. అనూప్ రావు...



కోరుట్ల, (విజన్ ఆంధ్ర) భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కోరుట్ల కు చెందిన డా. వై. అనూప్ రావు ను నియమించిన తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు ఇట్టి నియామకానికి సహకరించిన ఇందురు పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్,జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు లకు అనూప్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, బిజెపి పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు తిరుమల వాసు, రుద్ర సుజాత, కలాల రాధ సాయిచందు, గూగులోతు శ్రీకాంత్, కోరుట్ల మండల ప్రెసిడెంట్ పంచరీ విజయ్, కోరుట్ల టౌన్ సెక్రెటరీ రాజేందర్, సాగర్, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ లింగారెడ్డి, సుధావేణి మహేష్, గిన్నెల శ్రీకాంత్, బేక్కం అశోక్, మ్యాకల గణేష్, తులసి కృష్ణ, మాడవేణి నరేష్, పెండెం గణేష్, రాగంశెట్టి సాయి పాల్గొన్నారు.

## డీజే వాడకం నిషేధం...

**హనుమాన్ జయంతి ర్యాలీ సందర్భంగా ఆర్గనైజర్లతో సమన్వయ సమావేశంలో సీపీ...**

బోధన్, మార్చి31 (విజన్ ఆంధ్ర) : ఏప్రిల్ 2 గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని లయన్స్ క్లబ్ లో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య హనుమాన్ జయంతి శోభాయాత్ర ర్యాలీ నిర్వాహకులతో, వివిధ సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాటించవలసిన నియమ నిబంధనపై క్షుణ్ణంగా చర్చించారు. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో ఉత్సవం జరుపుకోవాలని ర్యాలీ పూర్తిగా ఆధ్యాత్మికముగా నిర్వహించుకోవాలని అదే సమయంలో ఇతరులకు, సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సీపీ సూచించారు. ఎవరైనా నరే చట్ట వ్యతిరేకంగా ప్రవర్తిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. డీజే సౌండ్ సిస్టం, డ్రోన్లు వాడకం నిషేధమని తెలిపారు. ఈ సమావేశంలో బోధన్ ఏసీపీ పి. శ్రీనివాస్, బోధన్ ఎస్. హెచ్.ఓ. వెంకట్ నారాయణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, సిబిలు ఎస్సైలు, హిందూ ధర్మ ప్రచార మండలి ప్రదీప్ గుప్తా, ఆర్గనైజేషన్ గోపి,విశ్వ హిందూ పరిషత్ హరికృష్ణ రెడ్డి, మారుతీ మందిరం పూజారి ప్రవీణ్ మహారాజ్, లయన్స్ క్లబ్, బజరంగ్దళ్, ఆర్య సమాజ్ ప్రతినిధులు, హనుమాన్ దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం సి ఎస్ ఆర్ ఫౌండేషన్

- గ్రామంలో ఉన్న ఎంపీ డిస్లారి పారిశ్రామిక
-చౌటకూర్ గ్రామంలో ఆలయం, చర్చి, మసీదు స్థలాల్లో అక్రమ నిర్మాణాలు..
- సర్పంచ్ పార్కల రామ్ రెడ్డి సహా గ్రామస్తులు జిల్లా కలెక్టర్ వినతిపత్ర



చౌటకూర్ మార్చి 31 (విజన్ ఆంధ్ర) : చౌటకూర్ మండల కేంద్రంలోని ఎంపీడిస్లారి కంపెనీ సి ఎస్ ఆర్ ఫౌండేషన్ నిధులు గ్రామ అభివృద్ధి గురించి అండర్ గ్రౌండ్ నాల మరియు సిసి రోడ్లు నిర్మాణం మరియు నిధులు రావాలని గ్రామ సర్పంచ్ పర్కలా రామ్ రెడ్డి ఈరోజు జిల్లా కలెక్టర్కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కంపెనీ యాజమాన్యం నుంచి వినతి పత్రం తీసుకొని వస్తే నిధులు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సర్పంచ్ కి తెలియజేయడం జరిగింది.చౌటకూర్ మండల కేంద్రంలోని శ్రీ శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర గుడి ఆలయం, చర్చి, మసీదు స్థలాల్లో అక్రమంగా ఇళ్లు నిర్మించుకున్నారు. ఈ స్థలాలను వెంటనే ఖాళీ చేసి ఆలయాలు, మత స్థలాలకు అప్పగించాలని గ్రామస్తులు, సర్పంచ్ పార్కల రామ్ రెడ్డి సహా అధికారులు సంతకాలు చేసి జిల్లా కలెక్టర్ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఈ విషయాలను వివరంగా తెలిపారు. గ్రామంలోని మత స్థలాల్లో అక్రమ ఆక్రమణలు జరిగి ఉండటం, ఇది సామాజిక సమస్యగా మారుతోందని గ్రామస్తులు చెప్పారు. వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పార్కల రాంరెడ్డి, రామా గౌడ్, జైపాల్ రెడ్డి, వార్డ్ సభ్యులు, అశోక్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధి రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యం

**- తెలంగాణ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి.**

**-బాన్సువాడ ఆర్టీసీ బస్టాండ్ లో మహాలక్ష్మి సంబరాల్లో పాల్గొన్న పోచారం....**



బాన్సువాడ మార్చి 31 (విజన్ ఆంధ్ర). తెలంగాణ రాష్ట్రంలో మహిళల అభివృద్ధి రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. బాన్సువాడ పట్టణం బాన్సువాడ బస్ స్టాండ్ లో బాన్సువాడ డిపో మేనేజర్ రవి కుమార్ ఆధ్వర్యం లో ఈరోజు మహాలక్ష్మి పథకం విజయ వంతం గా కొనసాగుతున్న నేపథ్యం లో రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు 290 కోట్ల ఉచిత ప్రయాణాలు10,000 కోట్లు ఆదా చేసిన సందర్భం గా ఏర్పాటు చేసిన సంబరాలకు ముఖ్య అతిథి గా హాజరైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భం గా పోచారం మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని, మహిళల ను ఆర్థికం గా బలోపేతం చేయడమే లక్ష్యం గా 2023 డిసెంబర్ 09 తేదీన ప్రతిష్టాత్మకం గా ప్రారంభించిన మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రం లో ఉచితం గా ప్రయాణించి న మహిళా ప్రయాణికు లు సుమారు గా 290 కోట్లు కాగా ప్రయాణికు లు ఆదా చేసుకున్న మొత్తం 10,000 కోట్ల రూపాయలు అందులో బాన్సువాడ డిపో నుండి మహాలక్ష్మి పథకం ప్రారం భమయిన నుండి 30 మార్చి 2026 వరకు ఉచితం గా ప్రయాణించి న మహిళా ప్రయాణికులు 2.42 కోట్లు కాగా ప్రయాణికు లు ఆదా చేసుకున్న మొత్తం రూపాయలు 90.32 కోట్లు రూ 10000 కోట్ల ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భం గా రాష్ట్ర మహిళల కు శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా పలువురు మహిళల ను ఘనం గా

# కుత్బుల్లాపూర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**-రూ.3.50 లక్షలు లబ్ధిదారులకు అందజేసిన కూన శ్రీనివాస్ గౌడ్**

**- ప్రజాపాలనతో పేదలకు అండగా ప్రభుత్వం**



కుత్బుల్లాపూర్, మార్చి 31 (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్‌లో కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్ లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు. ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన రఫియా బేగం, కోటిరెడ్డి, గుడిపల్లి శిరీష, సుబ్బారావు, లలిత, గుత్తి నాగభూషణం తదితరులు గతంలో సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోగా, వారికి మొత్తం రూ.3 లక్షల 50 వేల రూపాయల చెక్కులను తన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలనకు ప్రాధాన్యత ఇస్తూ బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తోందన్నారు. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దామోదర్ రాజానర్సింహ ప్రత్యేక కృషితో పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందడంతో పాటు సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చులకు సహాయం అందించడం అభినందనీయమని తెలిపారు. హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించనున్న ఉత్సవాలు, శోభాయాత్రలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను కమిటీ సభ్యులు కూన శ్రీనివాస్ గౌడ్‌కు అందజేసి ముఖ్య అతిథిగా హాజరవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, ఏనుగు శ్రీనివాసరెడ్డి, మోటె శ్రీనివాస్ యాదవ్, గుమస్తా మధుసూదన్, సుజాత, సుధాకర్, జహంగీర్, రఘు గౌడ్, బురాన్, బాల్ రెడ్డి తదితరులు, లబ్ధిదారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లి స్మృతిలో అనాథలకు అన్నదానం

### - సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి చేయూత అందిస్తాను :పోతురాజు మల్లేష్



చేవెళ్ల,మార్చి 31 (విజన్ ఆంధ్ర): తల్లి స్మృతిని నిలుపుకుంటూ ప్రతి ఏడాది ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని పోతురాజు మల్లేష్ తెలిపారు. తల్లి సత్యమ్మ వర్ధంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దామరగిద్ద వార్డుకు చెందిన మల్లేష్ సేవా కార్యక్రమం చేపట్టారు. శంకర్‌పల్లి మండలంలోని ప్రొద్దుటూరు గ్రామంలో ఉన్న వాల్మీకి గురుకులం ఆశ్రమంలో మంగళవారం అనాథ పిల్లలకు భోజన విందు నిర్వహించారు. కార్యక్రమానికి ముందు సత్యమ్మ చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులర్పించారు. అనంతరం పిల్లలకు స్వయంగా వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ... సమాజంలోని అవసరమైన వారికి తోడ్పాటు అందించడం తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు. ఆశ్రమ నిర్వాహకుడు నాయుడు మాట్లాడుతూ... మల్లేష్ కుటుంబం చూపిన సేవాభావం ఆదర్శనీయమని కొనియాడారు. పిల్లలకు ఆహారం మాత్రమే కాకుండా ఆత్మీయతను కూడా అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

## పంచముఖ శివాంజనేయ స్వామి ఆలయంలో బోర్‌వెల్ ప్రారంభించిన సర్పంచ్ నాతరి మల్లమ్మ




బెల్లంపల్లి మార్చి 31 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మండలం కన్నాల శివారులోని శ్రీ పంచముఖ శివాంజనేయ స్వామి దైవ సన్నిధానంలో స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాలతో భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు బోర్‌వెల్ ఏర్పాటు చేశారు. కన్నాల సర్పంచ్ నాతరి మల్లమ్మ పంపు స్విచ్ ఆన్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, ఓబీసీ నాయకులు బండి ప్రభాకర్ యాదవ్, 2వ వార్డు కౌన్సిలర్ వంశీ కృష్ణతో పాటు ఆలయ కమిటీ సభ్యులు చిలువేరు సత్యనారాయణ, డికొండ రాజలింగు, సాంబమూర్తి, మూర్కురి చంద్రయ్య, శంకర్, చింతపండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. హనుమజ్జయంతి సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా బోర్‌వెల్ ఏర్పాటు చేసి నీటి సమస్యను పరిష్కరించారు. భక్తుల సౌకర్యార్థం బోర్‌వెల్ ఏర్పాటు చేయడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## ముత్తారం పాఠశాలలో మధ్యాహ్న భోజనంపై సర్పంచ్ ఆకస్మిక తనిఖీ

ముత్తారం,మార్చి 31(విజన్ ఆంధ్ర) : ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని గ్రామ సర్పంచ్ సుధటి రవీందర్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి భోజనం నాణ్యత,రుచిపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే వంటలో ఉపయోగిస్తున్న సామాగ్రి,నిల్వ విధానం,పరిశుభ్రత తదితర అంశాలను సవివరంగా పరిశీలించారు. వంటశాలలో పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత మెరుగ్గా అమలు చేయాలని సర్పంచ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు,

## స్పందించిన ఏపీ ప్రభుత్వం శ్రీశైలం కుడి జల విద్యుత్తు కేంద్రం వద్ద నిలిపివేసిన విద్యుత్ ఉత్పత్తి



అచ్చంపేట మార్చి 31 (విజన్ ఆంధ్ర) శ్రీశైలం గుడి జల విద్యుత్ కేంద్రము వద్ద విద్యుత్ ఉత్పత్తి చేస్తూ ఏపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో వనపర్తి నాగర్ కర్నూల్ జిల్లాలకు సాగు తాగునీరు విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతుందని శ్రీశైలం గుడి జల విద్యుత్తు కేంద్రం వద్ద విద్యుత్ ఉత్పత్తిని ఆపాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం మంత్రి ఎమ్మెల్యేలతో కలిసి అక్కడ నిరసన కార్యక్రమం చేపట్టేందుకు సిద్ధం కాగా ఏపీ ప్రభుత్వం జెన్కో అధికారులు స్పందించి విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేయడం జరిగింది. దీంతో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు నాగర్ కర్నూల్ కల్వకుర్తి అచ్చంపేట ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు రైతులు ప్రజలు కలిసి అక్కడ వెళ్లే ప్రోగ్రాం వాయిదా వేయడం జరిగింది సాగునీటికి తాగునీటికి విద్యుత్తు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ కోరిక మేరకు జెన్కో అధికారులు శ్రీశైలం గుడి జల విద్యుత్తు కేంద్రం వద్ద విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశారు రైతులకు ప్రజలకు సాగునీరు తాగునీటి విషయంలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా చూడాలని ఎమ్మెల్యే కోరినట్లు తెలిపారు ఆందోళన కార్యక్రమానికి సిద్ధం కాగా ఏపీ ప్రభుత్వం స్పందించి విద్యుత్ ఉత్పత్తి విషయంలో తగు చర్యలు తీసుకోవడం చాలా సంతోషమని ఎమ్మెల్యే పేర్కొన్నారు అచ్చంపేట నియోజకవర్గం లోని రైతులు ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని ఆయన తెలిపారు

## వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి...

### హున్సా మహాజన సభ లో రైతుల డిమాండ్...



బోధన్, మార్చి31 (విజన్ ఆంధ్ర) : బోధన్ డివిజన్ సాలూర మండలంలోని హున్సా సహకార సంఘంలో అర్ధవార్షిక మహాజన సభ సంఘ పర్సన్ ఇన్ ఛార్జ్ అధికారి అరుణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. మంగళవారం సొసైటీ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో పలు తీర్మాణాలు చేశారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రభుత్వ శనగ కొనుగోలు కేంద్రాలలో ఎకరానికి 10 క్వింటాల్లను ప్రభుత్వం అనుమతించి కొనుగోలు చేపట్టాలని తీర్మానించారు. వరి, మొక్కజోన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఎకరానికి 40 క్వింటాల్ ల మొక్కజొన్నని కొనుగోలు చేయాలని తీర్మాణం చేశారు. ఎరువుల కొనుగోళ్ల విషయంలో యూరియా ఎరువును యాప్ ద్వారా కేవలం సొసైటీ పరిధిలోని గ్రామాలకు మాత్రమే పరిమితం చేస్తూ బుకింగ్ సౌకర్యాన్ని కల్పించాలని తీర్మానించారు. మార్కెఫెడ్ ఆధ్వర్యంలో సంఘాల ద్వారా కొనుగోలు నిర్వహించే సోయా, శనగ, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు కొనుగోలులో రైతులకు వేలిముద్రకి బదులుగా ఓటీపీ కి అవకాశం కల్పించి రైతులకు కలిగే ఇబ్బందుల నుండి ఉపశమనాన్ని కల్పించాలని తీర్మానించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ రిజిస్టర్ రవీందర్, గ్రామ సర్పంచ్ శివకుమార్, సంఘ మాజీ అధ్యక్షులు రవి, మాజీ ఉపాధ్యక్షులు వినోద్ రావు, ఏఈవో సంధ్య, సంఘ కార్యదర్శి హన్మంత్ రావు, హున్సా, ఖాజాపూర్, మందర్నా రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు......



నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,మార్చి31(విజన్ ఆంధ్ర); బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవని ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకయ్యమ్మ అన్నారు. మంగళవారం పెద్దవూర మండలంలోని జయరాంతండ గ్రామపంచాయతీలో గ్రామ లెవల్ పిల్లల సంరక్షణ కమిటీ స్థానిక సర్పంచ్ రమావత్.శ్రీనునాయక్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు బాల్య వివాహాలు,అక్రమ దత్తత, బాల కార్మిక నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మాయిలు 18 సంవత్సరాలు వచ్చాక మాత్రమే వివాహం చేసుకోవాలన్నారు. చిన్న వయస్సులో వివాహాలు చేయడం వల్ల వారికి పుట్టే పిల్లల్లో జన్యు పరమైన సమస్యలు ఉత్పన్నమౌతాయన్నారు. బాలికలకు యుక్త వయస్సు వచ్చిన వెంటనే వివాహాలు చేసి తల్లిదండ్రులు చేతులు దులుపుకుంటున్నారని అది చట్టరీత్యా నేరం అని తెలిపారు. బాల్య వివాహాల వల్ల భవిష్యత్‌లో అనేక కుటుంబ సమస్యలతో పాటు ఆరోగ్య,మానసిక సమస్యలను ఎదుర్కొంటారన్నారు. బాల్య వివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. పిల్లల దత్తత చాలా సులభం అని,ప్రభుత్వమే ఆ అవకాశం కల్పించినందున ప్రతి ఒక్కరు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం దత్తత తీసుకోవాలని, తెలిపారు. బడి ఈడు పిల్లలను పనిలోకి పంపించినా వారిపై చట్ట పరమైన శిక్షలు విధించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రమావత్ స్వామి,యూత్ లీడర్ రమావత్ లాలునాయక్,గౌరవ అధ్యక్షుడు పీక,టీచర్స్ పద్మలత,కళావతి,గ్రామ యువకులు,గ్రామ పెద్దలు,గర్భిణీలు,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## మర్పల్లిలో వార్డు సభ్యులకు ముగిసిన శిక్షణ

### - ధ్రువీకరణ పత్రాలు అందజేసిన ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీనివాస్



మర్పల్లి, మార్చ్ 31 (విజన్ ఆంధ్ర): మర్పల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. మంగళవారం జరిగిన ముగింపు వేడుకల్లో భాగంగా శిక్షణ పొందిన వార్డు సభ్యులకు ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. గ్రామాల్లో అభివృద్ధి పనులు, పంచాయతీ నిధుల వినియోగం మరియు ప్రభుత్వ పథకాలపై వార్డు సభ్యులకు పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. గ్రామ సమస్యల పరిష్కారంలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వార్డు సభ్యులు కోప్పుల ప్రభు, కవిత, రేఖ, పోలాస్ భరత్, దామోదర్, గోపాల్ నాయక్ తో పాటు ఇతర వార్డుల సభ్యులు అధికారులు చేతుల మీదుగా తమ సర్టిఫికెట్లను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది మరియు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం చైర్మన్గా అలివేణి నాగరాజ్

తొర్రూర్ మార్చ్ 31 (విజన్ ఆంధ్ర) : తొర్రూర్ మున్సిపల్ పరిధిలోని అంగన్వాడి కేంద్రమునకు చైర్మన్ గా 15 వ వార్డ్ కౌన్సిలర్ చకిలేల అలివేణి నాగరాజు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అలివేణి మాట్లాడుతూ ఈ కేంద్రం ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చినారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు మరియు చిన్న పిల్లలకు అందాల్సిన పౌష్టికాహారం సక్రమంగా అందేలా చూస్తానని అన్నారు. అంగన్వాడి కేంద్రంలో మౌలిక సదుపాయాలైన మరుగుదొడ్లు, స్వచ్ఛమైన త్రాగునీరు మరియు విద్యుత్ సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా పిల్లలకు సురక్షితమైన వాతావరణం కల్పిస్తానని. చిన్న పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యాబోధన కోసం ఆధునిక బోధనా పరికరాల ను సమకూరుస్తానని. భవన మరమ్మత్తులు చేయించి, గోడలపై రంగురంగుల చిత్రాలతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా పర్యవేక్షించడం మరియు పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తానని. స్థానిక ప్రజలకు అంగన్వాడీ సేవలపై అవగాహన కల్పించి, ప్రతి లబ్ధిదారుడు ఈ సేవలను పొందేలా చూడాల నీ వార్డు ప్రజలను నాయకులను కోరినారు. రిజిస్టర్ ద్వారా పారదర్శకతను పెంచి, నిధుల వినియోగాన్ని పర్యవేక్షించాల చూస్తానని అంగన్వాడీ కార్యకర్తలకు, ఆయాలకు తగిన ప్రోత్సాహాన్ని అందిస్తూ, సెంటర్ను ఒక మోడల్ డెవలప్మెంట్ సెంటర్గా తీర్చి దిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంబిఆర్ఎస్ యువ నాయకులు చకిలేల. మణిరాజ్, అంగన్వాడి సిబ్బంది పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి డిగ్రీ కళాశాలలో బీఏ ఆనర్స్ కోర్సు ప్రారంభం



బెల్లంపల్లి, మార్చి 30 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరం నుంచి బీఏ ఆనర్స్ కోర్సును ప్రారంభించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఒకే సబ్జెక్టును స్పెషలైజేషన్గా మూడేళ్ల పాటు అభ్యసించే అవకాశం ఈ కోర్సులో ఉంటుందని చెప్పారు. ఇన్కమ్ సర్టిఫికెట్ ఉన్న విద్యార్థులకు ఉచితంగా అడ్మిషన్ కల్పిస్తామని వెల్లడించారు. ఇంటర్మీడియట్ అన్ని గ్రూపులతో పాటు పాలిటెక్నిక్ డిప్లమా చేసినవారు కూడా ఈ కోర్సుకు అర్హులని పేర్కొన్నారు.

తెలంగాణ మల్టీ జోన్-1లో ఈ కోర్సు అందిస్తున్న ఏకైక కళాశాల బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలేనని తెలిపారు. ఇప్పటివరకు ఢిల్లీ యూనివర్సిటీ వంటి కేంద్ర విశ్వవిద్యాలయాల్లో మాత్రమే ఉన్న ఈ కోర్సు ఇప్పుడు స్థానిక విద్యార్థులకు అందుబాటులోకి రావడం విశేషమన్నారు. దోస్త్ అడ్మిషన్ల ద్వారా ప్రవేశాలు కల్పించబడతాయని, యూపీఎస్సీ, టీఎస్పీఎస్సీ వంటి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఈ కోర్సు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు దోస్త్ నోటిఫికేషన్ విడుదల కాగానే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9959269975ను సంప్రదించవచ్చు.

# అకాల వర్షానికి తడిసిన మక్కలను కొనుగోలు చేయాలి

## - అకాల వర్షంతో మామిడి, మక్క, వరి రైతులను ఆదుకోవాలి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 31 :సిద్దిపేట జిల్లా జిల్లా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ యందు ఆరబోసిన మక్కలు సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షాల ద్వారా తీవ్రంగా నానడం జరిగిందని నానిన మక్కలను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని, మామిడి పిందలు పూత రాలిపోయిందని,చేతికి వచ్చిన వరి పంట నేలవారిందని రైతులకు తీవ్ర అన్యాయం నష్టం జరిగి అకాల వర్షంతో ఆగమైపోయారని రైతులకు న్యాయం చేయాలని బిజెపి కిసాన్ సంఘ్ అధ్యక్షుడు కవ్వ వేణుగోపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి, బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఈ సందర్భంగా మంగళవారం రోజున తడిసిన మొక్కలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యంగా మార్క్ఫెడ్ అధికారుల యొక్క నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారిందని ఆరోపించారు. పూర్తిగా ఎండిన తర్వాత కూడా మార్క్ ఫెడ్డ్ అధికారులు సంచులు ఇవ్వకపోవడం ద్వారా హుస్నాబాద్ మార్కెట్ యార్డ్ యందు పూర్తిగా మక్కలు నానిపోయిన పరిస్థితి ఉన్నదన్నారు. మండలంలో మామిడి పూత పింజలు పూర్తిగా రాలిపోయాయని మామిడి తోటలకు నష్టం జరిగిందని, వరి పంట మొత్తం నేల వారిందని అన్నారు. వెంటనే స్థానిక రాష్ట్ర మంత్రి హుస్నాబాద్ శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్ స్పందించి తడిచిన మొక్కజొన్న ను వెంటనే కొనుగోలు చేయాలని, వరి మామిడి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఇప్పటి వరకు కూడా హుస్నాబాద్ రెవెన్యూ అధికారులు స్పందించకపోవడం చాలా విచారకరమైని, ఇట్టి విషయంరైతుల బాధలను గుర్తులో పెట్టుకొని వెంటనే స్పందించి ఆర్డీవో మరియు తాహసిల్దార్ మార్కెట్ యార్డ్ సందర్శించి వెంటనే తడిసిన మొక్కల కొనుగోలు చేయాలని రైతుల పక్షణా డిమాండ్ చేశారు. లేకుంటే రైతులతో కలిసి మార్కెట్ యార్డ్ ముందే ఆందోళన చేపడుతామని కూడా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో పశువుల పాక నిర్మాణానికి రూ .52,000 చెక్కు అందుచేత

గంభీరావుపేట మార్చి 31 (విజన్ ఆంధ్ర)గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామంలోఉపాధి హామీ పథకం లో భాగంగా మల్లవరం చంద్రారెడ్డి పాశువుల పాక నిర్మించుకోగా వారికీ మంగళవారం రోజున 52000/--రూపాయల చెక్కు సర్పంచ్ కమ్మరి గంగ సాయవ్వ రాజారాం మరియు పాలకవర్గం చేతుల మీదుగా చెక్కును అందజేశారు.



# యువత భవిష్యత్తుపై సీపీ రష్మీ పెరుమాళ్ ఫోకస్

## - ఆర్.వి.యం మెడికల్ కాలేజీలో అవగాహన కార్యక్రమం

ములుగు, మార్చి 31 (విజన్ ఆంధ్ర) : ఆర్.వి.యం మెడికల్ కాలేజ్, లక్ష్మక్కపల్లి (వంటిమామిడి)లో ఎంబీబీఎస్ విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, సైబర్ క్రైమ్, మొబైల్ యాప్ల దుష్పరిణామాలు, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, రోడ్డు ప్రమాదాలు, యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సిద్దిపేట్ సీపీ రష్మీ పెరుమాళ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్య సమస్యలు వివరించారు. సరదాగా మొదలయ్యే ఈ అలవాటు వ్యసనంగా మారి భవిష్యత్తును నాశనం చేస్తుందని హెచ్చరించారు. ర్యాగింగ్కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. అలాగే విద్యార్థులు పరస్పరం సోదరభావంతో మెలగాలని, రహదారి నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయరాదని, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి అని అవగాహన కల్పించారు.



ఈ కార్యక్రమంలో చైర్మన్ డా. ఆర్. యాకయ్య, మెడికల్ సూపరింటెండెంట్ డా. శ్రీనివాస్, ఏసీపీ కె. నర్సింహులు, ప్రిన్సిపాల్ డా. రాజేందర్, సీఐ డి. రవిరాజ్, ట్రాఫిక్ సీఐ మురళి, ఎస్ఐ రఘుపతి, డీన్ డా. ఓ. శ్రావణ్ కుమార్, డైరెక్టర్ గోపీ కృష్ణ, సీఈఓ దేవరకొండ శ్రీనివాస్ రావు, విజిలెన్స్ ఆఫీసర్ కె. రవి కుమార్, సీఎస్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు అన్యాయం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం

## ఒక్క హామీ నెరవేర్చలేదు

చర్ల , మార్చి 31 (విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్లో బిసిలకు తీవ్ర నష్టం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ చర్ల మండల కన్వీనర్ దొడ్డి తాతారావు నాయిబ్రహ్మన నాయకుడు గోరింట్ల వెంకటేశ్వరావు మైనార్టీ నాయకులు ఎస్ డి అజీజ్, ఎస్ కే సాదిక్ రజక సంఘం నాయకుడు సంతపూరి సతీష్ యాదవ సంఘం నాయకుడు గొలుసుల నరసింహరావు ఆవేదన వ్యక్తం చేశారు

కాంగ్రెసు ప్రభుత్వాం రెండు సంవత్సరాల బిసిలకు బడ్జెట్ లో 21 వేల 600 కోట్లు కేటాయించింది కాని బిసిలకు ఖర్చు పెట్టింది 5 వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించిన బడ్జెట్ 100 శాతం చేయడం లేదు బిసిలకు ఖర్చు పెట్టడం లేదు మిగిలి బడ్జెట్ ఎటుపోతుందని ,బడ్జెట్ అంటే అంకెల గారడి కాదు ప్రజల ఆశయాలకు అద్దం పట్టే రాజకీయ పత్రం కానీ ప్రభుత్వం గారడి చేస్తుందని ,రాష్ట్రంలో 56 శాతం ఉన్న బిసిల అమాయకత్వాని ఆసరాగా తీసుకుని మోసం చేస్తున్నారని ,52 శాతం రిజర్వేషన్లు కలిపిస్తామని అమలు కాదని తెలిసి కూడా అడవుడిగా జిఓ తెచ్చి ఇప్పుడు కోర్టు తీర్పు ప్రకారం కుదరదు అని రాష్ట్రంలో బిసిల జీవితాలతో ఆడుకుంటుందని ,కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో 50 లక్షల మంది బిసిలకు భూములు లేవు వారికి రైతు బంధు కూడా లేదఅని, బిసి స్వయం ఉపాధి కి నిధులు విడుదల చేయాలని కార్పొరేషన్లకు నిధులు విడుదల చేయాలని

కేటాయించిన నిధులు 100 శాతం విడుదల చేయాలని

బిసి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలి అంటూ

కెసిఆర్ పరిపాలన లో బిసిలకు బిసి బంధు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారని

యాదవులకు గొర్రెలు పంపిణీ పథకం

రజకులకు జాలర్లకు నాయిబ్రహ్మనలకు అనేక పథకాలు ఏర్పాడు చేసి బిసిలను ఆదుకున్నారని, ఈ ప్రభుత్వంలో బిసిలకు ఎటువంటి న్యాయం జరగక పొగా ఫీజు రీయింబర్స్మెంట్ లో కూడా బిసిలకు నష్టం జరుగుతుందని వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేయవలసి ఉంది ఈ మధ్యన రద్దు చేయాలని ఆలోచన చేస్తుంది అని వార్తలు వచ్చాయి బీద బిసిలకు ఉన్న ఒక్క అవకాశం పోతే ఇంజనీరింగ్ డాక్టర్ చదివే అవకాశం పోతుంది కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన చేయడం లేదు ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్నారు బీద ప్రజల ఇళ్లు పడగొట్టడం హామీలు అమలు చేయకపోవడం ప్రశ్నించె వారి గొంతు నొక్కేయడం అసెంబ్లీ సమావేశాలలో ప్రజల సమస్యలపై ప్రశ్నించినందుకు రెండు రోజులు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేను సస్పెండ్ చేశారు ఇది ప్రజాపాలన అంటార అని ఇప్పటికైనా ప్రభుత్వం బిసిలకు న్యాయం చేయాలని ఆయన లేనియెడల బిసిల తడాఖ చూపిస్తామని బీసీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు, ఈ కార్యక్రమంలో మండల లోని బీసీ సభ్యులంతా పాల్గొన్నారు.





## ఎరువుల నిల్వలు, విక్రయాలు రిజిస్టర్ ల్లో పక్కగా నమోదు చేయాలి

### -రువుల డీలర్ల కు దిశా నిర్దేశం చేసిన తహశీల్దార్, వ్యవసాయ అధికారి

వెంకటాపురం (నూగూరు) మార్చి 31 (విజన్ ఆంధ్ర) కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం రైతు వేదిక పాత్ర పురంలో ఇన్పుట్ డీలర్స్ తో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు . సమావేశానికి తహశీల్దార్ వేణు గోపాల్, మండల వ్యవసాయ అధికారి నవీన్ హాజరయ్యారు. తహశీల్టార్ మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ కి సంబంధించిన ఎరువుల నిల్వలు , విక్రయాలకు సంబంధించిన వివరాలు రిజిస్టర్లో పక్కాగా నమోదు చేయాలని ,ఎరువుల విక్రయ కేంద్రాల వద్ద వచ్చే వారం నుండి టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో తనిఖీలు జరుగుతాయని , డీలర్లు సహకరించాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి నవీన్ మాట్లాడుతూ ఎరువుల డీలర్లు అందరూ తప్పనిసరిగా ఎరువుల నిల్వల యొక్క వివరాలు స్టాక్ రిజిస్టర్లు నమోదు చేయాలని తెలిపారు. ఎవరైనా డీలరు కృత్రిమ కొరత సృష్టిస్తే కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. డీలర్లు సహకరించి మండల రైతులకు సకాలంలో ఎరువులు అందించేలా కృషి చేయాలని కోరారు సమావేశంలో వెంకటాపురం మండలానికి చెందిన ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

## వాసర్ లో నాబార్డ్ వాటర్ షెడ్ ప్రాజెక్ట్ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి



నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండలం వాసర్ గ్రామంలో నాబార్డ్ సహకారంతో ఏర్పాటు చేసిన 'వాసర్ వాటర్ షెడ్ ప్రాజెక్ట్' నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మంగళవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాల పెంపు, వ్యవసాయాభివృద్ధికి వాటర్ షెడ్ ప్రాజెక్టులు కీలకమని తెలిపారు. నాబార్డ్ ఆర్థిక సహకారంతో అమలు అవుతున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా వాసర్ గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల రైతులకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యాలయం ద్వారా వాటర్ షెడ్ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు సాంకేతిక సలహాలు, అవసరమైన సహాయం అందిస్తామని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, రైతాంగ సంక్షేమం కోసం తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాబార్డ్ జిల్లా అధికారి దండం కృష్ణ తేజ, ఆర్ఓ రాధారాణి, అగ్రికల్చర్ ఏడీఏ నూతన్ కుమార్, ఎన్‌జీఓ చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ హన్మంత్, ఉప సర్పంచ్ విఠల్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలు

### - ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్న రైతులు



ముధోల్, మార్చ్31:విజన్ ఆంధ్ర : సోమవారం రాత్రి కురిసిన భారీ ఈదురు గాలులు వర్షానికి మండల కేంద్రమైన

ముధోల్ తో పాటు వివిధ గ్రామాల్లో సాగుచేసిన రైతుల పంట పొలాలు పూర్తిగా దెబ్బ తిన్నాయి. చేతికి వచ్చిన పంట అర్ధరాత్రి వీచిన గాలులకు తీవ్ర నష్టం జరగడంతో రైతన్న దిగాలుగా ఉండిపోయాడు. ఈ ఏడాది అకాల వర్షానికి జొన్న,మొక్కజొన్న పంటలు అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు ఆశించిన స్థాయిలో దిగుబడి రావడంతో పాటు ధరసైతం ఆశాజనకంగా ఉండడంతో మొక్కజొన్న సాగుపై రైతులు ఆసక్తి చూపారు. మొక్కజొన్న పంట కోతకు వచ్చిన సమయంలోనే బలమైన ఈదురుగాలులతో అకాల వర్షం కురిసింది. మండల కేంద్రానికి చెందిన మేకల సాయి యాదవ్ 25 ఎకరాలను కౌలుకు తీసుకొని మొక్కజొన్న పంట వేశాడు. ఈదురు గాలులకు పంట పూర్తిగా నేల కొరవడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశాడు. అదేవిధంగా మామిడి తోటల్లో సైతం మామిడి కాయలు రాలిపోయాయి. చేతికి వచ్చే దశలోనే పంట నేలపాలు కావడంతో రైతులు ఆందోళనకు గురి అవుతున్నారు. అకాల వర్షం తమను ఆర్థికంగా నష్టాన్ని మిగిలించిందని వాపోతున్నారు. అదేవిధంగా గ్రామాల్లో రైతులు కూరగాయ పంటను సైతం సాగు చేస్తున్నారు. దాదాపు లక్ష రూపాయల వ్యయంతో మామిడి తోటను కౌలుకు తీసుకున్న షఫీ ఉల్లా ఖాన్( బాబా) కు అకాల వర్షం దాదాపు రూ. లక్ష 50 వేల , పొట్టోల్ల రాములు కు చెందిన మామిడి కాయలు నేలరాల్లడంతో రూ.లక్ష వరకు నష్టాన్ని కలిగించింది. లక్షల్లో పెట్టుబడి పెట్టి సాగు చేస్తున్న పంటలు నష్టపోవడంతో తమ పరిస్థితి దయనీయంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో మంగళవారం హర్టికల్చర్ అధికారి జావిద్ పాషా పరిశీలించి నివేదికలను ఉన్నత అధికారులకు అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వం నష్టపోయిన పంటలకు నష్టపరిహారం అందివ్వాలని రైతులు వేడుకుంటున్నారు.

# ప్రజ్ఞాపూర్ బస్టాండ్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి

### - ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్



గజ్వేల్, 31 మార్చి 2026 (విజన్ ఆంధ్ర) :ప్రజ్ఞాపూర్ బస్టాండ్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ప్రజ్ఞాపూర్ బస్టాండ్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం గజ్వేల్, ప్రజ్ఞాపూర్, తూప్రాన్ రోడ్డులో గల బస్టాండ్ల ఆధునీకరణ, నిర్మాణాల కోసం నిధులను మంజూరు చేసిందని, అయితే ప్రస్తుత ప్రభుత్వం ఆ నిధులను విడుదల చేయకుండా తాత్సారం చేస్తోందని ఆరోపించారు. పనులు అసంపూర్తిగా ఉండటం వల్ల ప్రయాణికులు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా అవసరాలను గుర్తించి, వెంటనే నిధులు విడుదల చేసి యుద్ధప్రతిపాదికన బస్టాండ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్మన్ కళ్యాణ్ పద్మాబాయి నర్సింగరావు, పట్టణ అధ్యక్షుడు నమాజ్ మీరా, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు మన్నే రూప వెంకటేష్, అత్తిలి శ్రీనివాస్, మామిడి శ్రీధర్, గోలి మమతా సంతోష్, కోట బాబు, కోలి చెలిమి భవాని కరుణాకర్, కప్ప మమతా పోచయ్య, భాగ్యలక్ష్మి కనక సేన మాజీ కౌన్సిలర్లు దుర్గాప్రసాద్, మరికంటి కనకయ్య, లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ కొలిచెల్మి స్వామి, నాయకులు అహ్మద్, ఉమర్, స్వామి చారి, ఎలా వెంకటేష్, ఎక్కలదేవి కనకరాజు తదితరులున్నారు.

# పోలీస్ శాఖలో అందించిన సేవలు అభినందనీయం

### - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

### ...శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి



నారాయణపేట ప్రతినిధి మార్చ్ 31 (విజన్ ఆంధ్ర) : నారాయణపేట జిల్లాలోని దామరగిద్ద పోలీస్ స్టేషన్‌లో హెచ్ సి గా విధులు నిర్వహిస్తున్న బాలప్ప నేడు పదవి విరమణ చేసిన సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ వినీత్ శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపి ఆయన పోలీస్ శాఖకు చేసిన విశిష్ట సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో ప్రతి ఒక్కరికీ పదవి విరమణ తప్పనిసరి ప్రక్రియ అని పేర్కొంటూ, పీసీ స్థాయి నుంచి హెడ్ కానిస్టేబుల్ వరకు 35 సంవత్సరాల పాటు అంకితభావంతో పోలీస్ శాఖకు సేవలందించిన బాలప్ప సేవలు అభినందనీయమని అన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన పోషించిన పాత్రను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అలాగే పోలీస్ శాఖ నుండి రావాల్సిన అన్ని రకాల బెనిఫిట్స్‌ను వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని కార్యాలయ స్టాఫ్ కు ఆదేశించారు. పదవి విరమణ అనంతరం ఏవైనా ఇబ్బందులు ఎదురైతే పోలీస్ శాఖ పూర్తి అండగా ఉంటుందని, అవసరమైతే నేరుగా తనను సంప్రదించవచ్చని ఎస్పీ భరోసా ఇచ్చారు. బాలప్ప 1992 బ్యాచ్‌లో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో చేరి, అంచలంచలుగా పీసీ, హెడ్ కానిస్టేబుల్ హోదాల్లో పదోన్నతీ పొంది, మొత్తం 10 పోలీస్ స్టేషన్లలో 35 సంవత్సరాల పాటు ప్రజలకు సేవలందించి, దామరగిద్ద పోలీస్ స్టేషన్ నుండి పదవి విరమణ పొందారు. ఆయనకు భార్య మణెమ్మ 4 గురు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారని తెలిపారు.

ఈ సన్మాన కార్యక్రమంలో డీఎస్పీ లు నల్లపు లింగయ్య, మహేష్, ఆర్ ఐ విజయ్ భాస్కర్, ఎస్ఐలు రాజు, నరేష్, డి పి ఓ సీనియర్ అసిస్టెంట్ అశోక్, అల్లుడు శివ, తదితరులు పాల్గొన్నారు.



## గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

### - టీకా కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్...

సింగరేణి,మార్చి31(విజన్ ఆంధ్ర) : పశువులకు సోకే గాలికుంటు వ్యాధి నివారణకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా టీకాలు వేయించడం ఉత్తమమైన మార్గమని రేగులగూడెం సర్పంచ్ మోతి వీరస్వామి అన్నారు.మంగళవారం రేగులగూడెం పంచాయతీ పరిధిలోని అనంతారం గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరిగా వేయించాలని, వ్యాధి సోకిన పశువులు వేరు చేయడం ద్వారా వ్యాప్తిని అరికట్టవచ్చని అన్నారు. పశువుల కొట్టాలను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ పశువుల కొట్టాలను బ్లీచింగ్ పౌడర్ ద్రావణంతో శుభ్రపరచాలని. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆవుల సత్యనారాయణ,వార్డు మెంబరు కార్తీక్, కమలాపురం పశు వైద్య సిబ్బంది,అనంతారం రైతులు పాల్గొన్నారు.

## నర్సరీలోమొక్కలు జాగ్రత్తగా కాపాడండి.ఎంపిడివో కొండన్న



ఊట్కూర్, మార్చి 31 (విజన్ ఆంధ్ర) : నర్సరీలో మొక్కలు ఏపుగా పెరిగే విధంగా జాగ్రత్తగా చూడాలని ఊట్కూర్ ఎంపీడీవో కొండన్న అన్నారు. మంగళవారం ఊట్కూర్ మండల పరిధిలోనిఆవుసలోని పల్లినర్సరీపరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రతి గ్రామంలో ఏర్పాటు చేస్తున్న నర్సరీలో వివిధ రకాల మొక్కలు చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు తొలగించాలన్నారు. మొక్కలు ఎండిపోయిన స్థానంలో కొత్తగా విత్తనాలు వేసి మొక్కలు పెరిగే విధంగా చూడాలని వేసవిని దృష్టిలో పెట్టుకుని మొక్కలకు సకాలంలో నీరుపోయాలన్నారు. అనంతరం పెద్దజట్రం ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని వంటగది పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఆకుకూరలు కూరగాయలు బియ్యం శుభ్రంగాకడిగివంట చేయాలన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పరిశీలన చేపడుతున్నామనిఅన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు నాణ్యమైన విద్య భోజనం వడ్డించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిమాధురిక, నాయకులు తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాలివానలోనూ గ్రామస్థులకు అండగా నిలిచిన బోంద్రేట్ సర్పంచ్ రవీందర్ పాటిల్

తానూర్,మార్చి 31(విజన్ ఆంధ్ర) : మండలంలోని బోంద్రేట్ గ్రామంలో రాత్రి కురిసిన భారీ గాలివాన భీభత్సం సృష్టించింది, దీనివల్ల విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది, ఈ క్లిష్ట పరిస్థితుల్లో గ్రామ సర్పంచ్ సిందే రవీందర్ పాటిల్ ఆపద్బాంధవుడిలా స్పందించారు,విద్యుత్ లేకున్నా జనరేటర్ సాయంతో గ్రామస్థులకు తాగునీటిని అందించారు,ఈ కార్యక్రమంలో నాగేంద్ర పటేల్, చక్రధర పటేల్, రమేష్ మరియు వార్డు సభ్యులు పాల్గొని సర్పంచ్ కృషిని అభినందించారు.



# తానూర్‌లో అకాల వర్షం బీభత్సం

### - నేలకొరిగిన జొన్న పంట, అంధకారంలో గ్రామాలు
### -చేతికొచ్చిన పంట చేజారడంతో రైతన్నల కన్నీరు..
### -జనరేటర్ ద్వారా తాగునీరు అందించిన బోంద్రేట్ సర్పంచ్



తానూర్, మార్చి 31(విజన్ ఆంధ్ర): తానూర్ మండలంలో సోమవారం రాత్రి ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది, ఈ అకాల వర్షం కారణంగా మండలంలోని పలు గ్రామాల్లో జొన్న పంట పూర్తిగా నేలకొరిగింది, చేతికి వచ్చిన పంట కళ్లముందే నేలపాలవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, భారీ పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంట చేజారడంతో రైతన్నలు కన్నీరుమున్నీరవుతున్నారు,

స్తంభించిన జనజీవనం:

ఈదురుగాలుల ధాటికి పలుచోట్ల భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి, దీంతో మండలంలోని మెజారిటీ గ్రామాలు రాత్రంతా చీకట్లోనే గడిపారు,ఈదురుగాలుల తీవ్రతకు కొన్ని ఇళ్లపై ఉన్న రేకులు, కప్పులు గాలిలో ఎగిరిపోయాయి, దీంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు, తాగునీటి ఇబ్బందులు – సర్పంచ్ చొరవ:

విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో బోంద్రేట్ గ్రామంలో తాగునీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది, ప్రజల ఇబ్బందులను గమనించిన సర్పంచ్ రవీందర్ పటేల్ తక్షణమే స్పందించారు, సొంతంగా జనరేటర్ ఏర్పాటు చేసి, గ్రామస్థులకు తాగునీటిని అందించారు, ఆపద సమయంలో ఆదుకున్న సర్పంచ్‌కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా ప్రజ్ఞాపూర్ గ్రామ దేవతల వార్షికోత్సవం

### - భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ, నల్ల పోచమ్మ వేడుకలు



గజ్వేల్, 31 మార్చి 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం పరిధిలోని ప్రజ్ఞాపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ, నల్ల పోచమ్మ అమ్మవార్ల ఆలయ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. గ్రామ పొలిమేరల్లో కొలువై ఉన్న అమ్మవార్లకు నిర్వహించిన ఈ ఉత్సవాల్లో గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉదయం నుంచే ఆలయంలో అమ్మవార్లకు అభిషేకాలు, అర్చనలు, విశేష అలంకరణలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలు, పుష్పాలతో సుందరంగా తీర్చిదిద్దారు. గ్రామ ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో నైవేద్యాలను సిద్ధం చేసి, బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవార్లకు సమర్పించారు. లోక కళ్యాణార్థం, గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుతూ అర్చకులు ఆలయ ప్రాంగణంలో హోమాలు, శాంతి పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఏటా ఈ ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహిస్తామని ఆలయ ధర్మకర్తలు, గ్రామ పెద్దలు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ డాకని బిక్షపతి, వైస్ చైర్మన్ శివ్వని ఎల్లం, జనరల్ సెక్రటరీ సైదామొల్ల నాగరాజు, జాయింట్ సెక్రటరీ డాకని దత్తయ్య, క్యాషియర్ గుండ్ర నర్సింలు, ఆలయ కమిటీ సభ్యులు గుండ్ర నర్సయ్య, సాయి రాములు, సైదామొల్ల మల్లేశం, ఈదోళ్ల యాదగిరి, సల్ల శ్రీనివాస్, గజ్వేల్ సాయిలు, గుండ్ర నర్సింగరావు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# బెజగామ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



గజ్వేల్ నియోజకవర్గం, 31 మార్చి 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బెజగామ గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం నాడు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ నక్కీర్త గోపాల్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బాచుపల్లికి చెందిన మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్స్ వారు నిర్వహించారు. ఈ శిబిరంలో మమత హాస్పిటల్స్‌కు చెందిన నిపుణులైన వైద్య బృందం పాల్గొని గ్రామ ప్రజలకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రధానంగా సాధారణ అనారోగ్య సమస్యల తనిఖీ, శస్త్రచికిత్స అవసరమైన వారి కోసం ప్రాథమిక పరీక్షలు, కంటి సంబంధిత సమస్యల నిర్ధారణ, ఎముకలు, కీళ్ల నొప్పుల పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు, మహిళా సమస్యలపై వైద్య సలహాలు ఇవ్వడం జరిగింది. శిబిరానికి వచ్చిన రోగులకు ఉచితంగా బీపీ, షుగర్, కంటి పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచిత రక్త పరీక్షలు నిర్వహించారు. అంతేకాకుండా, డాక్టర్ల సూచనల మేరకు రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ నక్కీర్త గోపాల్ మాట్లాడుతూ మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ వారు తమ గ్రామ ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి, ఉచితంగా వైద్య సేవలు, మందులు అందజేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి, గ్రామ పంచాయతీ ప్రతినిధులు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత మహిళకు సీఎం సహాయ నిధి చెక్కు అందజేసిన మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

తానూర్,మార్చి 31(విజన్ ఆంధ్ర): మండలంలోని కోలూర్ గ్రామానికి చెందిన జయశ్రీ సుభాష్ వాగ్మారే అనే మహిళకు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన ?22,500 చెక్కును మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి అందజేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజన్న, మాజీ సర్పంచులు చంద్రకళ శ్రీనివాస్ రెడ్డి, తులసీ రాం, నాయకులు పోశెట్టి,మౌళాఖాన్, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.





## ఎల్వి పాఠశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

తానూర్,మార్చి 31(విజన్ ఆంధ్ర): మండలంలోని ఎల్వి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు ఉత్సాహంగా 'ఫుడ్ ఫెస్టివల్' నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈఓ నరేందర్, విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ ఆహార స్టాళ్లను పరిశీలించి వారి నైపుణ్యాన్ని అభినందించారు, ఈ వేడుకలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గురవమ్మ జాతర ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

### - జాతరకు ముస్తాబవుతున్న గురువమ్మ తల్లి దేవాలయం

కారేపల్లి,మార్చి 31(విజన్ ఆంధ్ర) : సింగరేణి మండలంలో అతిపెద్ద జాతరగా విరాజిల్లుతున్న గురమ్మ జాతర ఉత్సవాలకు గురువమ్మ దేవాలయం ముస్తాబవుతుంది. ఈ జాతర ఉత్సవాలకు కారేపల్లి కామేపల్లి ఇల్లందు టేకులపల్లి బయ్యారం గార్ల మండలాల నుండి భారీ సంఖ్యలో ప్రజలు తరలివస్తారు. గురువమ్మ తల్లి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయి,దేవాలయం రంగులతో సిద్ధంగా ఉంది. ప్రతి ఏటా జరిగే ఈ గురువమ్మ తల్లి ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో నలుమూలల నుండి రావడం ఆ తల్లి యొక్క కరుణాకటాక్షాలకు నిదర్శనాలు. మండల పరిధిలోని పేరేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న గురువమ్మ తల్లి జాతర మహోత్సవములు ఏప్రిల్ 2వ తేదీ శనివారం ప్రారంభమై ఏడవ తేదీ వరకు జరుగుతాయని నిర్వహణ కమిటీ పేర్కొన్నారు. గురవమ్మ తల్లి జాతర ఉత్సవాల్లో మొదటి రోజైన గురువారం అమ్మవారికి పసుపు కుంకుమలతో నిత్య పూజలు ప్రారంభమవుతాయి. శుక్రవారం జలబిందెలు, శనివారం అమ్మవారి ఊరేగింపు,



కళ్యాణం, ఆదివారం పూల కప్పెర,సోమవారం గ్రామ ప్రభలు మంగళవారం అమ్మవారికి బోనాల సమర్పణ వంటి కార్యక్రమాలు నిర్వహించబడునని తెలిపారు. వారం రోజులపాటు జరిగే ఈ జాతర మహోత్సవంలో భక్తులందరూ విశేషంగా పాల్గొని శ్గురువమ్మ తల్లి అనుగ్రహానికి పాత్రులై,ఆశీస్సులు అందుకొని, కృతార్థులు కావలసిందని దేవస్థాన కమిటీ సభ్యులు కోరుతున్నారు.

## ఉద్యమ కారుల ఫోరం జిల్లా నాయకుల అరెస్టు

మల్హర్, మార్చి 30 విజన్ ఆంధ్ర : తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల ఫోరం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్ ను సోమవారం కొయ్యూరు పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మానిఫెస్టోలో పెట్టిన హమీలు నెరవేర్చాలని ఉ ద్యమ కారులను గుర్తించేందుకు వెంటనే సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యమ కారులకు పెన్షన్లు, 250 గజాల ఇంటి స్థలం, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ట్రైన్, బస్ పాస్ ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ కారుల అరెస్టు ను తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ఉ




ద్యమ కారుల పట్ల ప్రభుత్వం నిర్బంధాలు మానుకొని సానుకులంగా స్పందించి ఉ ద్యమకారులకు ఇచ్చిన హమీలు నెరవేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# షంషీర్ నగర్‌లో ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరం

### ఆరోగ్యమే మహాభాగ్యం -- వైద్యుల సూచనలు

బెల్లంపల్లి, మార్చి 31 విజన్ఆంధ్ర ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో షంషీర్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని డాక్టర్ పి. సుచరిత ప్రారంభించగా, ఉప జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ పర్యవేక్షించారు.

శిబిరంలో గైనకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఆర్. ప్రియదర్శిని, పీడియాట్రిషన్ డాక్టర్ పి. విక్రమ్, ఆర్థోపెడిక్ వైద్యుడు డాక్టర్ రాజు యాదవ్, కంటి వైద్యురాలు డాక్టర్ రాశినీ, జనరల్ మెడిసిన్ వైద్యుడు డాక్టర్ వాసుదేవరెడ్డి, డెంటల్ వైద్యుడు డాక్టర్ సాబిర్ తదితరులు పాల్గొని రోగులను పరీక్షించి చికిత్స అందించారు.

ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ 14 సంవత్సరాలు నిండిన బాలికలు హెచ్పివి వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా గర్భాశయ క్యాన్సర్ నివారణ సాధ్యమని తెలిపారు. అలాగే బీపీ, షుగర్ వంటి అసంక్రమణ వ్యాధుల నివారణకు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

మలేరియా, డెంగ్యూ వంటి కీటక జనిత వ్యాధుల నివారణకు పరిశు



భ్రత పాటించడంతో పాటు గ్రామపంచాయతీ సహకారంతో చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జీవనశైలి మార్పులతో వచ్చే వ్యాధులను దూరం చేసుకోవడానికి యోగా, వ్యాయామం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, కమ్యూనిటీ హెల్త్ అధికారులు, ఆర్‌బీఎస్‌కే సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏసీబీ దాడుల తర్వాతా మారని దుండిగల్ టౌన్ ప్లానింగ్...

### - మళ్లీ అవినీతి ఆరోపణల వెల్లువ
### - సస్పెన్షన్‌తో సరిపెట్టుకున్న వ్యవస్థ? కూల్చివేతల నాటకం, మళ్లీ నిర్మాణాలకు అనుమానాస్ద అనుమతి

దుండిగల్, మార్చి 31 (విజన్ ఆంధ్ర); దుండిగల్ సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ శాఖ వనితీరుపై మళ్లీ తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల వరుస ఫిర్యాదుల నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, ఒక అధికారిని సస్పెండ్ చేసిన ఘటన ఇంకా చల్లారకముందే, అదే శాఖపై తిరిగి ఆరోపణలు రావడం సంచలనంగా మారింది. ఏసీబీ దాడుల తర్వాత శాఖలో మార్పులు వస్తాయని ప్రజలు ఆశించినా, ఆ ఆశలు నెరవేరలేదనే అభిప్రాయం బలపడుతోంది.

**తనిఖీలు జరిగాయి... కానీ మార్పు ఎక్కడ?**

ఏసీబీ తనిఖీల సమయంలో బయటపడ్డ అక్రమాలపై చర్యలు తీసుకున్నట్టు ప్రకటించిన అధికారులు, అనంతరం కఠినంగా వ్యవహరిస్తామని హామీలు ఇచ్చారు. అయితే నెల రోజులు కూడా గడవకముందే మళ్లీ అక్రమ నిర్మాణాలకు సంబంధించిన ఆరోపణలు రావడం, ఆ చర్యలు కేవలం తాత్కాలికమని సూచిస్తున్నాయి.

**కూల్చివేతల తర్వాత మళ్లీ నిర్మాణాలు**

ఇటీవల నోటీసులు జారీ చేసి, సీజ్ చేసి, జెసిబిలతో కూల్చివేతలు చేపట్టిన నిర్మాణాలు కొన్ని రోజులకే మళ్లీ పునఃప్రారంభం కావడం




ప్రజల్లో తీవ్ర అనుమానాలకు దారి తీసింది.

"అధికారుల అనుమతి లేకుండా ఇది ఎలా సాధ్యం?" అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**పర్యవేక్షణలో లోపాలా? లేక ఉద్దేశపూర్వక నిర్లక్ష్యమా?**

కూల్చివేతలు చేసిన ప్రదేశాల్లో తిరిగి నిర్మాణాలు కొనసాగుతున్నా, సంబంధిత అధికారులు స్పందించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇది పర్యవేక్షణలో లోపమా? లేక ఉద్దేశపూర్వక నిర్లక్ష్యమా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**"సస్పెన్షన్‌తో సమస్య పరిష్కారం కాదు"**

ఒక అధికారిని సస్పెండ్ చేయడం ద్వారా వ్యవస్థలోని లోపాలు తొలగిపోవని నిపుణులు చెబుతున్నారు. శాఖలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారం పెంచేందుకు సమగ్ర సంస్కరణలు అవసరమని అభిప్రాయపడుతున్నారు.

స్థానికుల ఆగ్రహం... ఘాటైన విమర్శలు

ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ --

"నోటీసులు ఇవ్వడం ఒక ఫార్మాలిటీగా మారింది",

"సీజ్‌లు కేవలం చూపు కోసం మాత్రమే",

"డబ్బులు ఇచ్చిన వారికి నిర్మాణాలకు మళ్లీ అనుమతులు లభిస్తున్నాయి"

అంటూ ఘాటైన ఆరోపణలు చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై ప్రశ్నిస్తే, "చర్యలు తీసుకున్నాం" అనే సమాధానంతో తప్పించుకుంటున్నారని వారు ఆరోపిస్తున్నారు.

**మళ్లీ ఏసీబీ దృష్టి అవసరం**

ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ఏసీబీ అధికారులు మరోసారి సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఒకసారి తనిఖీలు చేసి వదిలేయకుండా, నిరంతర పర్యవేక్షణతో వ్యవస్థను కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. దుండిగల్ టౌన్ ప్లానింగ్ శాఖలో కొనసాగుతున్న ఈ పరిణామాలు పరిపాలనలో పారదర్శకత, బాధ్యతపై తీవ్రమైన సందేహాలు రేకెత్తిస్తున్నాయి. అవినీతి ఆరోపణలు పునరావృతం కావడం కేవలం యాదృచ్ఛికం కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇకనైనా ఉ న్నతాధికారులు కఠిన చర్యలు తీసుకుని వ్యవస్థను సరిదిద్దకపోతే, ప్రజల్లో నమ్మకం పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని స్పష్టమవుతోంది.

# రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ



చేవెళ్ల,మార్చి 31 (విజన్ ఆంధ్ర): ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని చేవెళ్ల ఎస్ఐ వనం శిరీష పేర్కొన్నారు. ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించేందుకు తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో 'అరైవ్ - అలైవ్' కార్యక్రమం భాగంగా చేవెళ్ల మండలంలోని నాంచేరి గ్రామంలో మంగళవారం చైతన్య ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల వెంట కొనసాగిన ఈ ర్యాలీలో పోలీసులు, యువకులు, పాల్గొన్నారు. హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై నినాదాలతో ప్రజలకు సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ వనం శిరీష మాట్లాడుతూ... నిర్లక్ష్యంతో డ్రైవింగ్ చేయడం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. చిన్నచిన్న జాగ్రత్తలు తీసుకుంటే ప్రాణనష్టం నివారించవచ్చని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు భద్రతపై చైతన్యం విస్తరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులుమామిడి అశోక్, గోటూరి జయశంకర్ గౌడ్, పులుమామిడి శేఖర్, అంతారం నర్సింలు, మల్లేష్, రాజలింగం గౌడ్, శివలింగం గౌడ్, రాఘవేందర్ గౌడ్, గడ్డమీద శంకర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి నరేందర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మారం జగదీశ్వర్, ఎస్.ఎం. హుస్సేనీలు టీఎన్జీఓ రాష్ట్ర నాయకులుగా ఏకగ్రీవ ఎన్నిక



నిజామాబాద్ మార్చ్29:( విజన్ ఆంధ్ర ) తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల (టీఎన్జీఓ) సంఘంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. టీఎన్జీఓ రాష్ట్ర అధ్యక్షుడిగా మారం జగదీశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్) వరుసగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గచ్చిబౌలిలోని టీఎన్జీఓ హౌసింగ్ సొసైటీ ప్రాంగణంలో ఎన్నికల అధికారి సుగుణాకర్ రెడ్డి, సహాయ ఎన్నికల అధికారి సురేష్ ఆధ్వర్యంలో ఈ ఎన్నికల ప్రక్రియ జరిగింది. మొత్తం 19 పదవులకు సంబంధించి కేవలం ఒక్కొక్క నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో, కార్యవర్గమంతా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారులు అధికారికంగా ప్రకటించారు.

?తమ విజయం అనంతరం నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ... తమ నాయకత్వంపై నమ్మకం ఉంచిన జిల్లా అధ్యక్షులకు, కార్యదర్శులకు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని, రాబోయే కాలంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారమే తమ ఏకైక అజెండా అని వారు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాష్ట్ర నాయకత్వానికి మద్దతు తెలిపారు, ముఖ్యంగా నిజామాబాద్ జిల్లా నుంచి భారీగా నాయకులు తరలివచ్చారు.

?ఎంప్లాయిస్ జేఏసీ మరియు టీఎన్జీఓ నిజామాబాద్ జిల్లా యూనిట్ ప్రతినిధులు రాష్ట్ర నాయకులను వ్యక్తిగతంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ బృందంలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా ఛైర్మన్ మరియు టీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు నశెట్టి సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి నేతికంట శేఖర్, టీఎన్జీఓ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాయిని గంగారాం, రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్ ఉన్నారు. వీరితో పాటు జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ పెద్దొల్ల నాగరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మచకూరి సతీష్ కుమార్, ఆర్మూర్ యూనిట్ అధ్యక్షుడు శశికాంత్ రెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# మహాలక్ష్మి పథకం రూ.10,000 కోట్ల పొదుపు మైలురాయి

## నిజామాబాద్‌లో ఘనంగా వేడుకలు

నిజామాబాద్ మార్చి 31: ( విజన్ ఆంధ్ర ) మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా మహిళలు రూ.10,000 కోట్ల పొదుపు మైలురాయిని చేరుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) నిజామాబాద్ బస్టాండ్‌లో ఘనంగా వేడుకలను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ మేయర్ కురగాయల ఉమామణి, టీజీఎస్ఆర్టీసీ నిజామాబాద్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ మధుసూదన్, నిజామాబాద్-1 డిపో మేనేజర్ బి.ఎస్. ఆనంద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

?ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, మహాలక్ష్మి పథకం మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం ద్వారా కుటుంబాలపై ఉన్న ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గించిందని కొనియాడారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 8.58 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఈ సేవలను వినియోగించుకోగా, దీని ద్వారా దాదాపు రూ.365.50 కోట్ల మేర పొదుపు జరిగినట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్త స్థాయిలో చూస్తే, ఇప్పటివరకు 290 కోట్ల మంది ప్రయాణికులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందారని, తద్వారా మొత్తం రూ.10,000 కోట్ల భారీ పొదుపు సాధ్యమైందని అధికారులు వివరించారు. ఈ పథకం రాష్ట్రవ్యాప్తంగా మహిళల ఆర్థిక సాధికారతకు ఎంతగానో దోహదపడిందని వారు నొక్కి చెప్పారు.

?నిజామాబాద్‌తో పాటు కామారెడ్డి, బాన్సువాడ, ఆర్మూర్, బోధన్ వంటి వివిధ డిపోల్లో కూడా ఇటువంటి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఉమారాణి, ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ జి. లహరి రఘు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మరియు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, బోధన్ మున్సిపల్ చైర్‌పర్సన్ పద్మా శరత్ రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు ఈ వేడుకల్లో పాల్గొని, తమ సంక్షేమం కోసం ఇటువంటి పథకాలను ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# కేఓఎస్ పాఠశాలలో ప్రీ-ప్రైమరీ గ్రాడ్యుయేట్ డే వేడుకలు

నిజామాబాద్, మార్చి 31:( విజన్ ఆంధ్ర) : నిజామాబాద్ ప్రగతి నగర్‌లోని కౌటిల్య ఒలింపియాడ్ స్కూల్ (ఖూూ) ఆవరణలో ప్రీ-ప్రైమరీ గ్రాడ్యుయేట్ డే వేడుకలు పండుగ వాతావరణంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పోలీస్ ఆఫీసర్ సందీప్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒక తండ్రిగా ఈ వేడుకలో పాల్గొనడం సంతోషంగా ఉందని, ఇలాంటి కార్యక్రమాలు చిన్నారుల మానసిక పరిపక్వతకు మరియు ఎదుగుదలకు ఎంతో తోడ్పడతాయని అభిప్రాయపడ్డారు. పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. తేజస్విని మాట్లాడుతూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా తమ పాఠశాల ఆధునిక విద్యా ప్రణాళికను రూపొందించిందని, దీనివల్ల విద్యార్థులు చిన్నతనం నుండే ఐఐటీ, మెడికల్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో రాణించేలా సిద్ధమవుతారని పేర్కొన్నారు.

?మరో డైరెక్టర్ సి.హెచ్. రామోజీరావు పాఠశాల నిబద్ధతను వివరిస్తూ, సాధారణ చదువులతో పాటు ఐఐటీ, మెడికల్ ఫౌండేషన్ మరియు ఇంటర్మీడియట్ ఎంసెట్ స్థాయి నిపుణులతో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల మానసిక మరియు శారీరక ఆరోగ్యంపై దృష్టి పెడుతూ ప్రత్యేక క్రీడా శిక్షకులను నియమించామని, అలాగే సాంకేతిక నైపుణ్యం కోసం రోబోటిక్స్, ఏఐ ఆధారిత పోటీలు మరియు ఒలింపియాడ్ పరీక్షలను పాఠశాల విద్యావిధానంలో భాగం చేశామని వివరించారు. ఇటువంటి సమగ్ర విధానం విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించి, వారు సమాజంలో ఉత్తమ వ్యక్తులుగా ఎదగడానికి దోహదపడుతుందని డైరెక్టర్లు స్పష్టం చేశారు. తల్లిదండ్రులు జాతీయ దృక్పథంతో ఆలోచించి, పాఠశాల స్థాయిలోనే పిల్లల విద్యపై సరైన నిర్ణయాలు తీసుకుంటే వారి భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని వారు సూచించారు.

?చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించిన ఈ వేడుకలో కాకతీయ విద్యాసంస్థల ఛైర్‌పర్సన్ సి.హెచ్. విజయలక్ష్మి, డైరెక్టర్లు సి.హెచ్. రజనీకాంత్, సి.హెచ్. రాజా, ప్రిన్సిపాల్ నటరాజ్, అకడమిక్ కో-ఆర్డినేటర్లు మరియు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# శిశు మరణాల తగ్గింపుపై వైద్య ఆరోగ్య శాఖ సమీక్షా సమావేశం



నిజామాబాద్ మార్చ్ 31: (విజన్ ఆంధ్ర )ఐదేళ్లలోపు చిన్నారుల మరణాల రేటును తగ్గించడానికి తీసుకోవాల్సిన వ్యూహాలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (ఐవీఎూ) డాక్టర్ బి. రాజశ్రీ మంగళవారం జిల్లా కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వైద్య సిబ్బంది నిరంతరం తమ పరిజ్ఞానాన్ని పెంచుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణులు మరియు శిశువులలో కనిపించే ప్రమాదకర సంకేతాలను ముందుగానే గుర్తించి, ప్రసవం తర్వాత తల్లుల ఆరోగ్యంపై ఇంటి వద్దే క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. సిబ్బంది అందరికీ సీపీఆర్ (జూ=) పై అవగాహన ఉండాలని, తల్లి పాలు పట్టడం యొక్క ప్రాముఖ్యత గురించి గర్భిణులకు మరియు బాలింతలకు వివరించాలని ఆమె స్పష్టం చేశారు.

?ప్రాంతాలు మారే గర్భిణుల వివరాలను పక్కాగా నమోదు చేసేందుకు 'మదర్-ఇన్', 'మదర్-ఔట్' సమాచార వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని, దీనివల్ల నిరంతర పర్యవేక్షణ మరియు ప్రాణరక్షణ చర్యలు సులభమవుతాయని ఆమె తెలిపారు. అత్యవసర ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచుకోవాలని, పిల్లల మధ్య సరైన ఎడం కోసం అంతరా మరియు ఐయుడి (×ఖఐ) వంటి కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పించాలని సూచించారు. గర్భిణులు మద్యం సేవించకూడదని గట్టిగా హెచ్చరిస్తూ, ఈ మేరకు వారి సంతకాలను ఎంసీహెచ్ (వీఐఎ) కార్డులపై తీసుకోవాలని ఆదేశించారు. అప్రమత్తంగా ఉండి ప్రతి నివారించదగిన మరణాన్ని అడ్డుకోవడం అందరి బాధ్యత అని డాక్టర్ రాజశ్రీ పేర్కొన్నారు.

?ఈ కార్యక్రమంలో పాల్గొన్న శిశువైద్య నిపుణులు డాక్టర్ నిరూప్ రెడ్డి మాట్లాడుతూ, క్యాన్సర్ స్క్రీనింగ్ మరియు అదనపు పోషకాహారం గురించి వివరించారు. పిల్లల చెవుల్లో లేదా ముక్కులో నూనె వేయడం వంటి అలవాట్లు ప్రమాదకరమని హెచ్చరించారు. పిల్లలు పాలు తాగకపోయినా లేదా మూత్ర విసర్జన తగ్గినా వెంటనే ఆసుపత్రికి తీసుకురావాలని సూచించారు. అనంతరం గైనకాలజిస్ట్ డాక్టర్ రోహిణి మాట్లాడుతూ, తీవ్ర రక్తహీనత ఉన్న గర్భిణుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఐరన్ సుక్రోజ్ మరియు పోషకాహార ప్రణాళికలు అమలు చేయాలని చెప్పారు. గర్భధారణ సమయంలో కనీసం నాలుగు సార్లు వైద్య పరీక్షలు తప్పనిసరని ఆమె వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఎం. అశోక్ తో పాటు పలువురు వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెట్రోల్ డిజిల్ బంకులలో నియమా నిబంధనలు పాటించాలి

## ఎస్ఐ టివిఆర్ సూరి



మంగపేట మార్చి31; (విజన్ ఆంధ్ర): మండలంలో పెట్రోల్ డిజిల్ బంక్ లు నిర్వహిస్తున్న నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలి అని ఎస్ఐ టీవీఆర్ సూరి అన్నారు .మంగళవారం పెట్రోల్ డిజిల్ బంకులు నిర్వహిస్తున్న నిర్వాహకులతో సమావేశం నిర్వహించి పెట్రోల్ డీజిల్ కొరత వలన వినియోగదారులకు నిబంధనల ప్రకారం సేవలు అందించాలి. పెట్రోల్ డిజిల్ బంక్ పరిసరాలు పూర్తిగా కవర్ అయ్యేవిధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి మైనర్లకు బంకులలో పెట్రోల్ పోయకూడదు ఒకవేళ నిబంధన విరుద్ధంగా పెట్రోల్ పోస్తే చర్యలు ఉంటాయి వాహనాలలో మాత్రమే పెట్రోల్ డీజిల్ పోయాలి బాటిల్స్ డ్రంబులు, ట్యాంకర్లలో పోయకూడదు
పెట్రోల్ డిజిల్ బంకుల ముందు లారీ ఇతర వాహనాలను పార్కింగ్ చేయకూడదు, పెట్రోల్ డిజిల్ బంకుల ముందు వాహనాలు పార్కింగ్ చేయడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కాబట్టి వాహనాల నిలిపినిలిపితే బంక్ యాజమాన్యంతో పాటు వాహనదారులపై కేసులు నమోదు చేయబడతాయి పెట్రోల్ డిజిల్ బంక్ నిర్వాహకులు వినియోగదారులకు తాగునీరు సౌకర్యం ఎయిర్ సౌకర్యంతో పాటు టాయిలెట్స్ వినియోగదారులకు సౌకర్యవంతంగా ఏర్పాటు చేసి పెట్రోల్ డిజిల్ బంక్ యజమానులు వాహనదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి పెట్రోల్ డిజిల్ బంకులు నిర్వహించుకోవాలని ఎస్ఐ టీవీఆర్ సూరి నిర్వాహకులకు సలహాలు సూచనలు ఇచ్చారు.

# అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా క్రీడలు

## అంబేద్కర్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు కుంజా సూర్య

మంగపేట మార్చి31; (విజన్ ఆంధ్ర) రిపోర్టర్ ఏటూరునాగారం ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని ఏటూరునాగారంలో గొప్ప వేడుకలుగా జరుపుకుంటూ తెలంగాణ రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడ పోటీలను అంబేద్కర్ ఉత్సవ కమిటీ కార్యనిర్వాహణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది.అదే సందర్భంలో 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు చేయడానికి కార్యాచరణ యొక్క పోస్టర్ అంబేద్కర్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు కుంజా సూర్య పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా కుంజా సూర్య మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో మనం స్వేచ్ఛగా బతుకుతున్నాం అంటే అది మన భారత రాజ్యాంగం యొక్క గొప్పతనం ప్రపంచంలోనే అతిపెద్ద స్వేచ్ఛ ప్రజాస్వామ్యం కలిగిన దేశంగా మన భారతదేశం గుర్తింపు పొందినది అది కేవలం మన దృఢమైన భారత రాజ్యాంగంగా ఉండడం ద్వారానే సాధ్యం అయింది. ఈ రాజ్యాంగం మన దేశంలోనే సబ్బండ ప్రజలకు ఆశాదీపం లాంటిది గొప్ప రాజ్యాంగాన్ని మనకందరికీ అందించిన మహా శిల్పి మన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వీరి యొక్క జయంతి ఉత్సవాలలో అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని అంబేద్కర్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు కుంజా సూర్య అన్నారు. ఏటూరు నాగారంలో నిర్వహించే వాలీబాల్ క్రీడోత్సవాలకు ఐక్యతకు ప్రతిబింబమైన క్రీడలను నిర్వహించడం జరుగుతుంది.క్రీడాకారులు రాష్ట్రవ్యాప్తంగా 14,15,16,తేదీలలో వచ్చి మీ ప్రతిభను చాటుకోవాలని వారు అన్నారు. వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ కార్యనిర్వాహకులు పరికి శ్రీనివాస్ ఏంపెల్లి శంకర్ పరికి వేణుగోపాల్ చిలువేరు అన్నమయ్య యలం జగన్ చేను రఘు పడిందల సతీష్ దేపాక సతీష్ ఏంపెల్లి రాజు దేపాక శ్రీరామ్ మామిడి రాంబాబు దేపాక నరసింహారావు పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎస్టిమేషన్ కమిటీ సభ్యుడుగా ఎన్నికైన ఎం.పీ వైయస్ అవినాష్ రెడ్డిని సన్మానించిన రెడ్యశీ సోదరులు స్వామి వివేకానంద సూక్తులు పుస్తకాన్ని ఎంపీకి బహుకరించిన రెడ్యశీ

కడప, మార్చి 31( విజన్ ఆంధ్ర) నిరంతర కృషీ వలుడు, ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసే యోధుడు కడప పార్లమెంట్ సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డిని పార్లమెంట్ ఎస్టిమేషన్ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన సందర్భంగా సోమవారం సాయంత్రం పార్లమెంట్ లో బులిటెన్ విడుదల చేశారు.పార్లమెంటు ద్వారా అభివృద్ధి కోసం చేసే ఖర్చు, వ్యయాల వివరాలను ఎంపీ అవినాష్ పరిశీలిస్తారన్నారు, ఆ మేరకు.పార్లమెంట్ ఎస్టిమేషన్ కమిటీ సభ్యుడుగా ఎన్నికైన కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని దువ్వూరు మండలం, చల్లబసాయ పల్లెలో మంగళవారం ఉదయం వైఎస్ఆర్పిపి రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం నియోజకవర్గ పరిశీలకుడు రెడ్యశీ వెంకటసుబ్బారెడ్డి,వైఎస్ఆర్పిపి నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యశీ చంద్ర శేఖర్ రెడ్డి లు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి పట్టు కండువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం స్వామి శ్రీ వివేకానంద సూక్తులు పుస్తకాన్ని రెడ్యశీ బహుకరించారు.పుస్తకాన్ని మీరు ప్రతిరోజు 3,4 సూక్తులు చదవాలని రెడ్యశీ కోరగా తప్పక చదువుతానని ఎంపీ అవినాష్ తెలిపారు. ఈ సందర్భంగా రెడ్యశీ మాట్లాడుతూ.ఈ పదవి అవినాష్



కు వన్నె కాదని, అవినాష్ నే పదవికి వన్నె అని, ఈ పదవికి అవినాష్ సంపూర్ణంగా న్యాయం చేస్తారని రెడ్యశీ ఆశా భావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మైదుకూరు మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్పిపి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లి రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ, వైఎస్ఆర్ సిపి బీసీ సెల్ అధ్యక్షుడు రమేష్ యాదవ్ లు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఏప్రిల్ 01న జిల్లా కు రాక!

## - రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించ నున్న సీఎం.

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

?కడప,మార్చి 31 (విజన్ ఆంధ్ర):?ఒంటిమిట్ట కడప జిల్లా లోని చారిత్రక పుణ్యక్షేత్రం ఒంటి మిట్టలో వెలసిన శ్రీ కోదండ రామస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన శ్రీ సీతారామ కల్యాణోత్సవానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. రాష్ట్ర ప్రజల తరపున స్వామివారికి పట్టువస్త్రాలు,ముత్యాల తలంబ్రాలను సమర్పించి, మొక్కులు చెల్లించుకోనున్నారు. ఏప్రిల్ 01 న రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ ఆర్ కడప జిల్లా పర్యటన: డాక్టర్ శ్రీధర్ చెరుకూరి
ముఖ్యమంత్రి పర్యటన ప్రణాళిక ప్రకారం బుధవారం (ఏప్రిల్ 1) సాయంత్రం 4:15 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఒంటిమిట్టలోని కోదండరామస్వామి ఆలయ సమీపంలో ఉన్న హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుండి రోడ్డు మార్గంలో ప్రయాణించి సా. 4:30 గంటలకు టీటీడీ అతిథి గృహానికి చేరుకుంటారు. స్వామివారి సేవలో సా. 6:05 గంటలకు అతిథి గృహం నుండి బయలుదేరి 6:10 గంటలకు ఆలయానికి చేరుకుంటారు. సా. 6:15 నుండి 6:30 గంటల వరకు శ్రీ కోదండరామస్వామి వారికి ప్రభుత్వం తరపున అధికారికంగా పట్టువస్త్రాలను సమర్పిస్తారు. అనంతరం ఆలయ సమీపంలోని కల్యాణ వేదిక వద్దకు చేరుకుంటారు.
?వైభవంగా సీతారామ కల్యాణం?రాత్రి 6:45 గంటల నుండి 8:30 గంటల వరకు అత్యంత వేడుకగా జరిగే శ్రీ సీతారామ కల్యాణోత్సవంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. ఈ సందర్భంగా స్వామివారికి ముత్యాలు మరియు తలంబ్రాలను అందజేస్తారు.కల్యాణ వేడుక అనంతరం రాత్రి 8:40 గంటలకు టీటీడీ అతిథి గృహానికి చేరుకుని రాత్రి బస చేస్తారు.
గురువారం (ఏప్రిల్ 2) ఉదయం 8:40 గంటలకు ముఖ్యమంత్రి ఒంటిమిట్ట నుండి హెలికాప్టర్ ద్వారా తన తదుపరి పర్యటనకు బయలుదేరి వెళ్తారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు.

# ఒంటిమిట్ట కోదండరామ స్వామి కళ్యాణోత్సవమునకు అదనపు బస్సులు ఏర్పాటు

## జిల్లా ప్రజా రవాణాశాఖ అధికారి గోపాల్ రెడ్డి

కడప,మార్చి 31: (విజన్ ఆంధ్ర): ఏప్రిల్ 01 తేదీన ఒంటిమిట్టలో జరుగనున్న శ్రీ కోదండరామ స్వామివారి కళ్యాణోత్సవం సందర్భంగా, వై.ఎస్.ఆర్. కడప జిల్లా నలుమూలల నుండి వచ్చే భక్తాదుల కోసం ప్రత్యేక బస్సులు నడపబడనున్నవి. అని జిల్లా ఆర్టీసీ అధికారి గోపాల్ రెడ్డి తెలిపారు వాటి వివరాలు క్రింది విధంగా బస్సులను ఏర్పాటు చేశామని కడప నుండి 35 పులివెందుల నుండి 12 బద్వేల్ 22, జమ్ములమడుగు12 ప్రొద్దుటూరు 07, రాజంపేట ఇ రాయచోటి 17 ఇతర ప్రాంతాలు నుంచి 40, మొత్తం 145 బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. అదనంగా,భక్తుల సౌకర్యార్థం:
కడప వైపు ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలం నుండి కళ్యాణోత్సవం జరిగే ప్రదేశం వరకు 12 ఉచిత బస్సులు
రాజంపేట వైపు సాలాబాద్ క్రాస్ పార్కింగ్ స్థలం నుండి కళ్యాణోత్సవం ప్రదేశం వరకు 08 ఉచిత బస్సులు
మొత్తం 20 ఉచిత బస్సులు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మరియు తిరుమల తిరుపతి దేవస్థానం వారి సౌజన్యంతో నడపబడనున్నవి.అని అలాగే ఇంకా,పక్క జిల్లాలైన అనంతపురం, కర్నూలు, ప్రకాశం,నెల్లూరు,తిరుపతి, చిత్తూరు,విజయవాడ, విశాఖపట్నం మరియు హైదరాబాద్ ప్రాంతాల నుండి కూడా భక్తులు హాజరయ్యే దృష్ట్యా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయబడినవి అని
01 తేదీన ఉదయం 07:00 గంటల నుండి రాజంపేట మరియు కడప వైపుల నుండి ప్రత్యేక బస్సులు నడపబడును.అని తెలిపారు
కళ్యాణోత్సవం ముగిసిన అనంతరం కూడా ప్రయాణికులు తిరుగు ప్రయాణానికి బస్సులు అందుబాటులో ఉంటాయనీ
రాజంపేట ఇ తిరుపతి వైపు వెళ్ళే భక్తులకు: సాలాబాద్ క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలం నుండి
కడప వైపు వెళ్ళే భక్తులకు: గరుడ హోటల్ పక్కన ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలం నుండిరాత్రి 03:00 గంటల వరకు భక్తులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చుటకు ప్రత్యేక బస్సులు నడపబడు చున్నామని కాబట్టి, కడప మరియు ఇతర జిల్లాల భక్తాదులందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి కళ్యాణోత్సవానికి హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావలసిందిగా కోరారు.

# తాడిచెర్ల పిహెచ్ సి లో వైద్య శిబిరం

మల్హర్, మార్చి 30 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో బాగంగా జిల్లా వైద్య ఆరోగ్య ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం వైద్యధికారి వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో స్పెషలిస్ట్ వైద్యాధికారులతో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివిధ వ్యాధులతో బాధపడుతున్న 164 మంది రోగులకు ప్రత్యేక పరిక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ వినయ్ భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ వైద్యాధికారులతో పాటు ఏఎన్ఎం లు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.




## కోదండ రాములోరి కళ్యాణం నకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశాం

**-కన్నుల పండుగ గా జరగనున్న రాముల వారి కల్యాణోత్సవం ను తిలకించేందుకు వచ్చే భక్తులకు ఏర్పాట్లు.**

**-గ్యాలరీలలో భక్తులకు సౌకర్యవంతం గా ఏర్పాట్లు**

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**

ఒంటిమిట్ట, మార్చి 31 (విజన్ ఆంధ్ర) ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామికళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ మరియు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి స్పష్టం చేశారు.మంగళవారం సాయంత్రం ఒంటిమిట్ట టిటిడి అతిధి గృహంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్, టిటిడి జేఈవో వి.వీర బ్రహ్మం, సి వి ఎస్ ఓ మురళీ కృష్ణ,ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, జెసి డా.నిధి మీనా, రాజంపేట సబ్ కలెక్టర్ భావన తో కలసి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ మరియు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారన్నారు

కన్నుల పండుగ గా జరగనున్న రాముల వారి కల్యాణోత్సవం ను తిలకించేందుకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు. పూర్తి అయినాయని 70 నుంచి 80 వేలకు పైగా భక్తులు కళ్యాణోత్సవమునకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు ఈ సందర్భంగా భక్తులకు స్పెషల్ బస్సు సర్వీస్ లను ఏర్పాటు చేశామని ప్రతీ పది నిమిషాలకు ఒక బస్సు అందుబాటులో ఉంటుందని

తిరుపతి, అనంతపురం, నెల్లూరు, కర్నూల్ ప్రాంతాల నుంచి కూడా స్పెషల్ బస్సు ఏర్పాటు శేషమన్నారు

## అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లు ఆమోదం పట్ల న్యాయవాదుల హర్షం...

బోధన్, మార్చి31 (విజన్ ఆంధ్ర) : అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లు ఆమోదం పట్ల బోధన్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం బోధన్ కోర్ట్ ఆవరణలో టీపీసీసీ లీగల్ సెల్ హెచ్.ఆర్.ఆర్టీఐ డిపార్ట్మెంట్ కన్వీనర్, న్యాయవాది ఎస్.రాజు పటేల్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం అడ్వకేట్ ప్రొటెక్షన్ ఆక్ట్ బిల్లు ను అసంబ్లీ లో ఆమోదం తెలిపినందుకు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వర్గానికి, టీపీసీసీ లీగల్ సెల్ హెచ్.ఆర్. ఆర్టీఐ డిపార్ట్మెంట్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ కోర్టు న్యాయవాదులు బానోత్ రమేష్, పోశెట్టి, మారుతి రావు ఖన్నా, నరేష్ కుమార్ కులకర్ణి, సమ్మయ్య, నాయక్ సాయిలు, రాఘవేందర్, ధర్మయ్య, మాజీద్, ఫెరోజ్, పరమేశ్వరి, చైతన్య, నర్సిములు, న్యాయవాదులు పాల్గొన్నారు.



## ఆర్.వి.ఎం ఆస్పత్రిలో విద్యార్థులకు అవగాహన సదస్సు

**- ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరంగా కఠిన శిక్ష**

**- సిద్దిపేట సీపీ రష్మీ పెరుమాళ్**

గజ్వేల్ నియోజకవర్గం, 31 మార్చి 2026 (విజన్ ఆంధ్ర) :సిద్దిపేట జిల్లా ములుగు మండలం లక్ష్మక్కపల్లి గ్రామంలోని ఆర్.వి.ఎం హాస్పిటల్‌లో మంగళవారం ఎం.బీ.బీ.ఎస్ విద్యార్థులకు కీలక అవగాహన సదస్సు నిర్వహించారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియమాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, యాంటీ ర్యాగింగ్ మరియు యాంటీ డ్రగ్స్ పై సుదీర్ఘంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల సమాజంలో కలిగే దుష్పరిణామాలు మరియు తీవ్రమైన ఆరోగ్య సమస్యల గురించి వివరించారు. చాలా మంది యువతీ యువకులు కేవలం సరదా కోసం మొదలుపెట్టి తర్వాత దానికి బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. విద్యార్థులు ఈ విషయంలో పూర్తి అవగాహనతో, అప్రమత్తంగా ఉండాలన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరంగా ఎదుర్కోవాల్సిన కఠిన శిక్షల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులందరూ ఒకరికొకరు సోదర భావంతో మెలగాలని, తోటి విద్యార్థులతో మంచి సత్సంబంధాలను పెంపొందించుకోవాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడవడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. వాహనం నడిపే సమయంలో పాటించాల్సిన రహదారి నిబంధనల గురించి విద్యార్థులకు వివరణాత్మక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్.వి.యం. చైర్మన్ డాక్టర్ యాకయ్య, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, గజ్వేల్ ఏసీపీ నర్సింహులు, డాక్టర్, రాజేందర్ ప్రిన్సిపాల్, డి. రవిరాజ్ సీ.ఐ గజ్వేల్ రూరల్, మురళి సీఐ ట్రాఫిక్ గజ్వేల్, వి రఘుపతి ఎస్.ఐ. ములుగు, ఆర్.వి.యం. డీన్ శ్రావణ్ కుమార్, డైరెక్టర్ గోపీ కృష్ణ, సీ.ఈ.ఓ దేవరకొండ శ్రీనివాస్ రావు, విజిలెన్స్ ఆఫీసర్ కె. రవి కుమార్, సి.ఎస్.ఓ. శ్రీనివాస్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## జపాన్ పర్యటనతో అభివృద్ధి పాఠాలు నేర్చుకున్న కూన శ్రీశైలం గౌడ్

**-ఆధునిక సాంకేతికత, నగర నిర్వహణపై ప్రత్యేక దృష్టి**

**- రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడే ఆలోచనలు**

కుత్బుల్లాపూర్, మార్చి 31 (విజన్ ఆంధ్ర); స్నేహితులతో కలిసి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఇటీవల జపాన్ దేశాన్ని పర్యటించి అక్కడి అభివృద్ధి నమూనాలను సమగ్రంగా అధ్యయనం చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన జపాన్‌లోని పలు ప్రముఖ నగరాలను సందర్శిస్తూ ఆధునిక సాంకేతికత, సమర్థవంతమైన నగర నిర్వహణ విధానాలను సమీపంగా పరిశీలించారు. జపాన్‌లో అమలవుతున్న శుభ్రత, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజా సేవల నిర్వహణ వంటి అంశాలు తనను ఎంతో ఆకట్టుకున్నాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రజల క్రమశిక్షణ, సమయపాలన, సామాజిక బాధ్యత వంటి విలువలు దేశ అభివృద్ధికి ఎంత ముఖ్యమో ఈ పర్యటన ద్వారా స్పష్టమైందన్నారు. అలాగే పలు ప్రముఖ పర్యాటక ప్రదేశాలను సందర్శించిన సందర్భంగా అక్కడి సంస్కృతి, సంప్రదాయాలు, ప్రజల జీవన విధానంపై లోతైన అవగాహన పొందినట్లు కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు. అభివృద్ధి చెందిన దేశాల్లో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేయడం ద్వారా మన రాష్ట్రంలో కూడా సానుకూల మార్పులు తీసుకురావడానికి అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పర్యటన తనకు కొత్త ఆలోచనలను అందించిందని, భవిష్యత్తులో ప్రజా ప్రయోజనాల దృష్ట్యా వాటిని అమలు చేయడానికి కృషి చేస్తానని కూన శ్రీశైలం గౌడ్ స్పష్టం చేశారు.



## ఉద్యమ కారుల అంశం పై మాట్లాడిన రాములమ్మ కు కృతజ్ఞతలు

**భూపాలపల్లి జిల్లా తెలంగాణ ఉద్యమ కారులు**

మల్హార్, మార్చి 31 విజన్ ఆంధ్ర : కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు మానిఫేస్టోలో ఇచ్చిన హామీల అమలుపై శాసనమండలిలో ప్రస్తావించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ రాములమ్మ, విజయశాంతికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం భూపాలపల్లి జిల్లా నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఉద్యమకారులకు ఇచ్చిన హమీలు అమలు చేయకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి ఉద్యమకారుల హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసి ఆర్థికంగా, శారీరకంగా నష్ట పోయి అనేక ఇబ్బందులు పడుతున్న తెలంగాణ ఉద్యమకారుల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినందుకు ఎమ్మెల్సీ విజయశాంతికి ఉద్యమకారుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య యాదవ్, జిల్లా ప్రదాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్, మండల అధ్యక్షులు బూడిద సతీష్, ఉద్యమ కారులు చొప్పరి రాజు, షేక్ చాంద్ పాష, కోండ్ర సారయ్య, వెంకటస్వామి, జునగరి పద్మ,మద్దుల విజయ, ఆకుల సదానందం, రాజేశం గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉత్పత్తిలో లక్ష్యాన్ని చేరిన తాడిచర్ల -ఓపెన్ కాస్ట్

మల్హార్, మార్చి 31 విజన్ ఆంధ్ర : 2005-26 సంవత్సరానికి గాను తాడిచర్ల ఓసిపి బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరినట్లు వైస్ ప్రెసిడెంట్లు ప్రభాకర్ రెడ్డి కేఎస్ఎన్ మూర్తిలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 25 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సామర్థ్యాన్ని, 100 శాతం ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యాన్ని విజయవంతంగా సాధించి ఒక కొత్త ప్రమాణాన్ని నెలకొల్పినట్లు వారు తెలిపారు. ఏఎమ్మార్ కంపెనీ ఆధ్వర్యంలో బొగ్గు వెలికితీత పనులు చేపడుతున్న ఈ మైన్ లో 2025-26 సంవత్సరానికి గాను 2.5 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని ఎమ్మార్ కంపెనీ ఎండి మహేష్ రెడ్డి కార్మికులను, అధికారులను, ఉద్యోగులను అభినందించినట్లు వారు తెలిపారు. ఇదే సమన్వయంతో ముందుకు సాగాలని కోరినట్లు తెలిపారు. అలాగే ప్రమాదాల రహిత మైన్ గా బెస్ట్ సేఫ్టీ ప్రాక్టీస్ అవార్డుతో పాటు మైన్ ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించినట్లు తెలిపారు. ఓసిపిలో పనిచేస్తున్న కార్మికులు, అధికారులు, ఉద్యోగులకు అభినందనలు తెలిపారు.



## మారుతి మందిరంలో సిపి ప్రత్యేక పూజలు...

బోధన్, మార్చి 31(విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని నర్సి రోడ్ లో గల శ్రీ మారుతి మందిరంలో నిజామాబాద్ సిపి సాయి చైతన్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం బోధన్ పట్టణానికి విచ్చేసిన సిపి మారుతీ మందిరంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పండుగలను ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ఏసీపీ శ్రీనివాస్, సీఐ వెంకటనారాయణ, ఆలయ చైర్మన్ గుండేటి శంకర్, ఈఓ రాములు, అర్చకులు ప్రవీణ్ మహారాజ్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## కిష్టంపేటలో పౌర హక్కులపై అవగాహన

రాయికల్: మార్చి 31 (విజన్ ఆంధ్ర): మండలంలోని కిష్టంపేట గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని రెవెన్యూ ఇన్స్పెక్టర్ దేవదాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు తన హక్కులతో పాటు బాధ్యతలను కూడా తెలుసుకోవడం అవసరమని పేర్కొన్నారు.రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకుంటూ సమాజ అభివృద్ధికి సహకరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల అంజ గౌడ్,జీపీఓ అంజలి,మాజీ సర్పంచ్ తంగెల్ల రమేష్,మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మారం పల్లిరవి,ఏనుగంటి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు ఆంజనేయస్వామి చిన్నజయంతి ఉత్సవాలు

మల్యాల, మార్చి 31 (విజన్ ఆంధ్ర): మల్యాల మండలంలో నీ ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ అంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఉదయం వర్షం కురవడంతో భక్తులు ఆలస్యంగా కొండకు చేరుకుంటున్నారు. దీక్షా స్వాములు అంజన్న సన్నిధిలో తమ మాల విరమణ చేస్తున్నారు. బుధవారం నుంచి చిన్న జయంతి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉత్సవాల దృష్ట్యా భక్తుల కోసం ప్రత్యేక క్యూలైన్లు, బారికేడ్లు మరియు అవసరమైన ఇతర సదుపాయాలను అధికారులు ఏర్పాటు చేస్తున్నారు.

## బిఆర్ఎస్ నుండి తెలంగాణ జాగృతిలో పార్టీలో చేరిన కూర సురేష్.-వివిధ పార్టీకి చెందిన నాయకులు

గంభీరావుపేట మార్చి 31(విజన్ ఆంధ్ర);గంభీరావుపేట మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు, రాష్ట్ర మున్నూరు కాపు ఆర్గనైజింగ్ సెక్రటరీ గా పనిచేస్తున్న ప్రస్తుత బిఆర్ఎస్ నాయకుడు కూర సురేష్, మంగళవారం రోజు హైదరాబాదులోని జాగృతి కార్యాలయంలో జాగృతి అధ్యక్షురాలు కవిత ఆధ్వర్యంలో సురేష్ తో పాటు ఎర్ర నరసయ్య, కొల్లమద్ది రంగారావు ల కు జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పార్టీ కండువా కాపీ పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి వచ్చిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు.కూర సురేష్ మాట్లాడుతూ, బీసీ సామాజిక వర్గం అభివృద్ధి ముఖ్యమని, తెలంగాణ జాగృతి వల్ల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.



# చర్లలో గ్యాస్ సెగ

### కట్టెల పొయ్యి పోయి గ్యాస్ కష్టాలొచ్చాయి

### గంటలు తరబడి నిలబడిన గ్యాస్ సిలిండర్ దొరకడం లేదు

### అధిక ధరలకు అమ్ముతున్నట్లు ఆరోపణలు

చర్ల, మార్చి 31 (విజన్ ఆంధ్ర): ఒకప్పుడు అడవి తల్లి ఒడిలో కట్టెలకు కొదవ లేకుండా, గిరిజన పల్లెలు నిత్యం పొగలు కక్కుతూ కనిపించేవి. కానీ కాలం మారింది. పర్యావరణం, ఆధునికత పేరిట అటవీ గ్రామాల్లో కూడా గ్యాస్ సిలిండర్లు నిత్యావసరంగా మారాయి. అయితే, నేడు అదే గ్యాస్ సిలిండర్ సామాన్యుడికి చుక్కలు చూపిస్తోంది. అంతర్జాతీయ యుద్ధ పరిణామాలు ఒకవైపు, స్థానిక డీలర్ల నిర్లక్ష్యం మరోవైపు కలిసి చర్ల మండల ప్రజలను రోడ్డున పడేస్తున్నాయి.

**పక్కదారి పడుతున్న సిలిండర్లు**

గత కొన్ని రోజులుగా చర్ల మండల కేంద్రంలో గ్యాస్ సిలిండర్ల కొరత తీవ్రమైంది. గ్యాస్ డీలర్ షాపుల ముందు వందలాది మంది వినియోగదారులు తెల్లవారుజాము నుండే క్యూ కడుతున్నారు. ఓటీపీ వస్తోంది , కానీ సిలిండర్ రావడం లేదు అని వాపోతున్నారు,వినియోగదారుల సెల్‌ఫోన్‌లకు డెలివరీ ఓటీపీలు వస్తున్నప్పటికీ, చేతికి మాత్రం సిలిండర్లు అందడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అక్రమ తరలింపుపై రగడ**



సామాన్య ప్రజలకు అందాల్సిన సిలిండర్లు అధిక ధరలకు హోటళ్లు, ఇతర వ్యాపార సంస్థలకు పక్కదారి పడుతున్నాయన్న ఆరోపణలు మిన్నంటుతున్నాయి. ఈ క్రమంలోనే ఆగ్రహించిన వినియోగదారులు గ్యాస్ అక్రమ తరలింపును అడ్డుకుని, డీలర్ షాపు ముందు పెద్ద ఎత్తున గలాటా చేశారు, ఏడాదికి సరిపడా కట్టెలు ఇంటి ముందు వేసుకుని నిశ్చింతగా ఉండేవాళ్ళం, ఇప్పుడు గ్యాస్ కోసం పనులు మానుకుని గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ గ్యాస్ సిలిండర్ల సమస్య లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు

మండల కేంద్రంలో గ్యాస్ డీలర్ల ఇష్టారాజ్యం సాగుతోందని, అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గ్యాస్ సరఫరాలో పారదర్శకత పెంచి, సామాన్య , గిరిజన ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని గ్యాస్ వినియోగదారులు కోరుతున్నారు.

## కుత్బుల్లాపూర్‌లో బీజేపీ నేతలకు అభినందనలు

### రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియామకంపై హర్షం వ్యక్తం చేసిన నాయకులు



కుత్బుల్లాపూర్, మార్చి 31 (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన బక్కా శంకర్ రెడ్డి, ఎం.ఎస్. వాసు లకు బీజేపీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో-కన్వీనర్ రావుల శేషగిరి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ అభివృద్ధికి వారు మరింత కృషి చేసి, బీజేపీ బలోపేతానికి తోడ్పడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కంది శ్రీరాములు, యువ నాయకులు రావుల పృథ్వి, శ్రీనివాస్ రెడ్డి, సాయినాథ్ నేత, పత్తి సతీష్, కేశవ, విజయేందర్ రెడ్డి, భరత్ కుమార్, మురళీకృష్ణ, మంజునాథ్, భాస్కర్ తదితర బీజేపీ నాయకులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

## బోధన్ మున్సిపల్ బడ్జెట్ ఆమోదం...

బోధన్, మార్చి 31(విజన్ ఆంధ్ర) : బోధన్ మున్సిపల్ బడ్జెట్ ఆమోదం పొందింది. మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశపు హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్లాన్ గ్రాంట్ నాన్ ప్లాన్ గ్రాంట్ 34,38,70,000 లోన్స్, డిపాజిట్లు 90,00000 సాధారణ ఆదాయం 13,77,55000 మొత్తం 49కోట్ల 6లక్షల 25వేల రూపాయలు బడ్జెట్ 2026-27సంవత్సరానికి అంచనా వేసి ఆమోదం తెలిపారు. అనంతరం పట్టణ అభివృద్ధిపై, వివిధ అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, ఆల్ పార్టీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: మేడబోయిన యాదగిరి

నాగారం మార్చి 31( విజన్ ఆంధ్ర )తుంగతుర్తి నియోజకవర్గ స్థాయిలో ఏప్రిల్ 4, 5 తేదీలలో నిర్వహించనున్న దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మేడబోయిన యాదగిరి పిలుపునిచ్చారు.దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ 2026 కార్యక్రమంలో భాగంగా మంగళవారం లక్ష్మాపురం గ్రామంలో బీజేపీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మేడబోయిన యాదగిరి మాట్లాడుతూ, తిరుమలగిరి పట్టణ కేంద్రంలో రెండు రోజులపాటు జరిగే ఈ శిక్షణ శిబిరాల్లో పార్టీ కార్యకర్తలకు సిద్ధాంతపరమైన అవగాహనతో పాటు సాంఘిక సవాళ్లను ఎదుర్కొనే విధానం, పార్టీ నిర్మాణంపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ శిక్షణ శిబిరాలు కార్యకర్తలలో నైపుణ్యాలను పెంపొందించి, పార్టీ బలోపేతానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి బీజేపీ కార్యకర్త తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నాగారం మండల అధ్యక్షులు కుంభం కరుణాకర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు దేశగాని నర్సయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు శాగంటి సత్తయ్య, జాటోత్ నెహ్రూ, బూత్ అధ్యక్షులు శాగంటి వీరభద్రయ్య, నాయకులు జాటోత్ నరేష్, శాగంటి శ్రీను, శాగంటి బిక్షం, గొండెల ఉప్పలయ్య, మేడబోయిన శ్రీకాంత్, భాషబోయిన యాదగిరి, నీలం లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పక్షాన INTUC 22000 ప్యాకేజీ వేతనాన్ని తీయాలి అన్లిమిటెడ్ మెడికల్ కావాలి

బూర్గంపాడు మండల ప్రతినిధి మార్చి 31 (విజన్ ఆంధ్ర )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక ఐటీసీలో జరుగుతున్న 14వ వేతనం ఒప్పందంలో యాజమాన్యం కుంటి సాకులు చెప్పకుండా 22 వేల ప్యాకేజీని అందించాలని డిమాండ్ చేశారు. మరియు వైద్య పరంగా కరోనా తర్వాత మారినటువంటి వైద్య సౌకర్యం పరిస్థితులను వివరిస్తూ ప్రస్తుత కాలంలో పరిమితులలేని 100% మెడికల్ స్కీం సాధించి తీరాల్సిందేనని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదు అని యాజమాన్యం వారికి తేల్చి చెప్పారు. 100% మెడికల్ సాధించలేని పరిస్థితుల్లో గుర్తింపు సంఘం యాజమాన్యంతో చర్చలు వదిలేసి కార్మికులతో కలిసి పోరాటంలో ముందుకు రావాలని అప్పుడు ఏ విధంగా యాజమాన్యం దిగిరాదో తేల్చుకుందాం అని సూటిగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఎంప్లాయిస్ కార్యకర్తలు పాల్గొన్నారు



## జర్నలిస్ట్ యాదగిరికి వెలుగు జాతీయ ఉత్తమ అవార్డు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 31 : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం కేశవపూర్ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ జోనగోని యాదగిరి కి తెలుగు వెలుగు సాహిత్య వేదిక ఆధ్వర్యంలో మంగళవారం రోజున నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా వివిధ రంగాల్లో గత 25 సంవత్సరాలుగా కృషి చేసినందుకు గాను తెలుగు వెలుగు జాతీయ ఉత్తమ అవార్డు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు రాజకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ ఫిలిం భవన్ లో జరిగిన కార్యక్రమంలో యూట్యూబ్ స్టార్ నటులు ఆర్ఎస్ నంద గుంటి రాధిక వారి ఆధ్వర్యంలో యాదగిరిని ఘనంగా సన్మానించారు. అవార్డు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారిస్తాం

### -- మేయర్, డిప్యూటీల హామీ

### - మెట్టుగడ్డ, ఇండస్ట్రియల్ ఏరియాలి

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారిస్తామని మహబూబ్ నగర్ కార్పొరేషన్ మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్ , డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డిలు హామి నిచ్చారు . మంగళవారం పట్టణంలోని ఇండస్ట్రీయల్ ఏరియాలో భవన నిర్మాణ కార్మికులు మేయర్, డిప్యూటీ మేయర్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ. భవన కార్మికులు నేటి వ్యవస్థలో ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రస్తావించారు. ముఖ్యంగా కార్మికుల శ్రమ, జీవన స్థితిగతులు, భద్రతా సమస్యలు, ప్రభుత్వ సహాయ సహకారాల అవసరం వంటి అంశాలను వివరించారు. అదేవిధంగా కార్మికులకు హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీల ప్రాముఖ్యతను తెలియజేస్తూ, ప్రతి కార్మికుడు తన కుటుంబ భద్రత కోసం ఈ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్ సహకారంతో



భవన కార్మికులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తారని తెలిపారు. భవన కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకువస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, కార్మికుల హక్కుల పరిరక్షణకు తాము ఎప్పుడూ కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వాణి శ్రీ ప్రశాంత్, మైత్రి యాదయ్య, సంఘం అధ్యక్షులు, సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

## పంట నష్టాలను పరిశీలించిన దావ వసంత

### -రైతులకు ధైర్యం చెప్పిన బీఆర్ఎస్ నాయకులు

రాయికల్, మార్చి 31 (విజన్ ఆంధ్ర): మండలంలోని కిష్టంపేట గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నష్టపోయిన మామిడి,వరి పంట పొలాలను జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ బీఆర్ఎస్ నాయకులు,రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నష్టపోయిన రైతులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఇప్పటికే ప్రకృతి వైపరీత్యాలతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, ప్రభుత్వం నుంచి సరైన సహాయం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా నష్టపరిహారం అందజేయాలని రైతుల పక్షాన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రాయికల్ మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్,రూరల్ మండల అధ్యక్షుడు అయిల్నేని ఆనంద్‌రావు,గ్రామ శాఖ అధ్యక్షుడు చిలక శ్రీనివాస్,మండల మైనార్టీ అధ్యక్షుడు, ఉప సర్పంచ్ ఎండి చాంద్ పాషా,గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు ఆడేపు హరికృష్ణ, వెల్దుర్తి మాజీ సర్పంచ్ బుర్ర ప్రవీణ్ గౌడ్, నాయకులు కోల రాజకుమార్, బొంతల ఆదిరెడ్డి, బుర్ల రాజు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఉద్యాన వర్సిటీలో హార్టీఇన్నోవేషన్ హబ్ స్థాపన

### - వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం, 31 మార్చి 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా ములుగు మండలం శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో హార్టీఇన్నోవేషన్ హబ్ స్థాపనకు చర్యలు చేపడుతున్నట్లు వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి వెల్లడించారు. ఉద్యాన రంగంలో ఆధునిక సాంకేతికతలను ప్రవేశపెట్టి, పరిశోధనలను మరింత అభివృద్ధి చేయడమే ఈ హబ్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం పరిపాలనా కార్యాలయాన్ని ఏ.ఎన్.జి.ఆర్.ఏ.యు. మాజీ ఉపకులపతి డాక్టర్ సురవరం సుధాకర్ రెడ్డి, అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ ఫ్లోరిడా నాచురల్ రిసోర్సెస్ డైరెక్టర్ కె. రమేష్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా యూనివర్సిటీ ఆఫ్ ఫ్లోరిడాతో సంయుక్తంగా ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌లు, సహకార పరిశోధన ప్రాజెక్టులపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఉప కులపతి దండ రాజిరెడ్డి మాట్లాడుతూ ఈ హార్టీ ఇన్నోవేషన్ హబ్ ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలతో పరిశోధన అవకాశాలు కల్పించబడతాయని, విద్యార్థులు, అధ్యాపకులకు ప్రపంచ స్థాయి పరిజ్ఞానం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ హబ్ ద్వారా ఉద్యాన రంగంలో కొత్త ఆవిష్కరణలు, స్టార్టప్‌లు కూడా ప్రోత్సహించబడతాయని ఆయన అన్నారు. హార్టీ ఇన్నోవేషన్ హబ్‌లో భాగంగా రిమోట్ సెన్సింగ్, జి.ఐ.ఎస్., పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ, వెబ్ స్టూడియో, ఉద్యాన రంగానికి ఇన్క్యూబేషన్ సెంటర్ వంటి విభాగాలు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ విభాగాల ద్వారా పరిశోధన, శిక్షణ, సాంకేతిక సేవలు సమగ్రంగా అందించబడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులు, విద్యార్థులు, శాస్త్రవేత్తలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం చేరువ కావడం తో పాటు, అంతర్జాతీయ స్థాయి సహకారంతో ఉద్యాన రంగ అభివృద్ధికి కొత్త దారులు తెరుచుకుంటాయని విశ్వవిద్యాలయ వర్గాలు వెల్లడించాయి. ఈ కార్యక్రమానికి రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. భగవాన్, డీన్ ఆఫ్ హార్టికల్చర్ డాక్టర్. జె. చీనా నాయక్, యూనివర్సిటీ కన్సల్టెంట్ డాక్టర్ కె. వీరాంజనేయులు, డాక్టర్ జి.పి. సునందిని, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డాక్టర్ సురేష్ కుమార్, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రియల్ అండ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ డాక్టర్ ఎన్. శ్రీనివాసన్, టెక్నికల్ సెక్రటరీ డా. పిడిగం సైదయ్య, ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ వి.సుచిత్ర, బోధన సిబ్బంది పాల్గొన్నారు.



# గిరిజనుల పాలిట “కల్పవృక్షం” విప్పచెట్టు

### విప్పపువ్వు తో పలు ఉపయోగాలు

### పుష్కలమైన ఔషధ గుణాలు

చర్ల, మార్చి 31 (విజన్ ఆంధ్ర): ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనుల జీవితం, ఆర్థిక వ్యవస్థ మరియు సంస్కృతిలో విప్పపువ్వు ఒక విడదీయలేని భాగం. ప్రకృతి ప్రసాదించిన ఈ అపురూప సంపదను వారు “అడవి తల్లి దీవెన”గా భావిస్తారు గిరిజనుల జీవనోపాధి మార్చి, ఏప్రిల్ నెలలు వచ్చాయంటే చాలు, గిరిజన పల్లెల్లో పండగ వాతావరణం కనిపిస్తుంది. తెల్లవారుజామునే కుటుంబం మొత్తం అడవికి వెళ్లి విప్పపూలను సేకరించడం వారి దైనందిన జీవితంలో ఒక భాగం. నేలపై రాలిన పూలను ఏరి, శుభ్రం చేసి ఎండబెడతారు.

ఈ ఎండబెట్టిన పూలను విక్రయించడం ద్వారా గిరిజనులకు గణనీయమైన ఆదాయం లభిస్తుంది, ఇది వారి వేసవి కాలపు ప్రధాన ఆర్థిక వనరు,

**సంస్కృతి మరియు సంప్రదాయాలు**

గిరిజన సంస్కృతిలో విప్పపువ్వుకు పవిత్రమైన స్థానం ఉంది,

కొత్త విప్పపువ్వును దైవానికి నైవేద్యంగా సమర్పించిన తర్వాతే వారు దాన్ని వాడటం ప్రారంభిస్తారు. గిరిజనులు పలు వేడుకలలో ప్రధానమైనదిగా విప్ప పువ్వు పని చేస్తా ఉంది, పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాల్లో విప్పపువ్వుతో చేసిన పదార్థాలు లేదా పానీయాలు



వడ్డించడం అందించడం ఒక ఆచారంగా గిరిజన సంప్రదాయంగా తరతరాలుగా వస్తోంది.

**ఐటిడిఏ మరియు ఆధునిక ఉత్పత్తులు**

ప్రభుత్వం ప్రస్తుతం ఐటిడిఏ ద్వారా విప్పపువ్వుకు అదనపు విలువను జోడిస్తోంది దీనివల్ల గిరిజనులకు లాభసాటి ధర లభిస్తోంది

ఆహార ఉత్పత్తులుగా విప్పపువ్వుతో లడ్డూలు, బిస్కెట్లు, జామ్, జెల్లీలు మరియు టీ పొడి ,సబ్బులు వంటివి తయారు చేస్తున్నారు

విప్పపువ్వులో కాల్షియం, విటమిన్లు మరియు యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది రక్తహీనతను తగ్గించడానికి, శక్తిని ఇవ్వడానికి ఉపయోగపడుతుంది

విప్ప నూనె విప్ప గింజల నుండి తీసే నూనెను వంటల్లోనే కాకుండా,





చర్మ వ్యాధుల నివారణకు మరియు దీపారాధనకు వాడతారు, ఈ పూలు ఏరిన తర్వాత మిగిలిన భాగాన్ని పశువులకు మేతగా కూడా ఉపయోగిస్తారు.

నిజంగానే విప్పచెట్టు గిరిజనుల పాలిట ‘కల్పవృక్షం’. అటవీ సంపదను కాపాడుకుంటూ, దాని ద్వారా వారు పొందుతున్న ఈ జీవనోపాధి ఎంతో గొప్పది. అయితే విప్పపూల కొనుగోలు విషయంలో ఈ ప్రాంత ఆదివాసులకు కొంత అన్యాయం జరుగుతుంది, దాన్ని కొనేవారు లేక ప్రవేట్ వ్యక్తులకు మరియు అంతర్ రాష్ట్రాలకు వ్యక్తులకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది, అలా కాకుండా (ఐటీడీఏ) సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ చొరవతో ఈ పరిస్థితిని అర్థం చేసుకొని చర్ల ప్రాంతంలోనే విప్ప పూల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి గిరిజన అభివృద్ధికి తోడ్పడితే వారి యొక్క జీవన విధానం మరింత మెరుగుపడుతుంది అని ఇక్కడి ఆదివాసీలు కోరుతున్నారు



# ఆదర్శం పూర్వ విద్యార్థులు

**– స్నేహానికి ఆపన్నహస్తం ఆదర్శంగా నిలిచిన పూడూరు పూర్వ విద్యార్థులు**

**మల్యాల, మార్చి 31 (విజన్ ఆంధ్ర):**

జగిత్యాల జిల్లా కోడిమ్యాల మండలం పూడూరు గ్రామంలో పాఠశాల రోజుల్లో పంచు కున్న జ్ఞాపకాలు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, కష్టాల్లో ఉన్న తోటి మిత్రులను ఆదు కోవడం లోనూ స్ఫూర్తిగా నిలు స్తాయని పూడూరు ప్రభుత్వ

2




ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

కరీంనగర్ విజన్
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం | 01 ఏప్రిల్ 2026 | పేజీలు 8


# గ్రామ సభలు సక్సెస్ చేయండి



**- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**
**- ఎంపీడీవోలు, ఎంపీవోలు, హౌసింగ్ అధికారులతో సమీక్ష..**

**రవిందర్, బ్యూరోచీఫ్ ఉమ్మడి కరీంనగర్ విజన్ ఆంధ్ర:**


ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఏప్రిల్ 2న జిల్లాలో గ్రామసభలు విజయవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు.

2

చామనపల్లి హత్య కేసులో ..

# 15 మందికి యావజ్జీవ శిక్ష

**కరీంనగర్ బ్యూరో చీఫ్, మార్చి 31:**
గత కొన్నేళ్ల క్రితం కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చామనపల్లి గ్రామంలో జరిగిన బోజ్జ తిరుపతి హత్య కేసులో నిందితులకు గౌరవ జిల్లా ప్రధాన మరియు సెషన్స్ కోర్టు కఠిన శిక్షను ఖరారు చేసింది. నిందితులుగా ఉన్న 15 మందికి యావజ్జీవ కారాగార శిక్ష తలో 1,500 రూపాయల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి నేడు తీర్పు వెల్లడించారు.



# నగరపాలక సంస్థ సమావేశం ప్రశాంతం

**కరీంనగర్ , మార్చి 31,విజన్ ఆంధ్ర:**
కరీంనగర్ నగరపాలక సంస్థ బడ్జెట్, సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా ముగిసింది. నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో మేయర్ కొలగాని శ్రీనివాస్ అధ్యక్షతన, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు సమక్షంలో జరిగిన బడ్జెట్, సర్వసభ్య సమావేశానికి జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా ఐఏఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉదయం 11 గంటలకు తెలంగాణ రాష్ట్ర గీతం తో ప్రారంభమైన



పాలకవర్గ సమావేశాలు దేశ జాతీయ గీతాలాపనతో ముగిసింది. నగరపాలక సంస్థ 2026-2027 ఆర్థిక సంవత్సరం అంచనాలు, సవరించిన బడ్జెట్ పద్దుల ఆమోద నిమిత్తం 312.42 కోట్ల రూ. బడ్జెట్ కు, 11 ఎజెండా తో పాటు 26 టేబుల్ ఎజెండా అంశాలకు పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.

**సీఐడీ నోటీసులపై**
**బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆగ్రహం**

4

# ఆదర్శం పూర్వ విద్యార్థులు




మొదటి పేజీ తరువాయి..

పాఠశాల 2001-2002 బ్యాచ్ విద్యార్థులు నిరూపించారు. సామల లక్ష్మీ నారా యణ స్నేహితుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ 'గెట్-టుగెదర్' కార్య క్రమంలో పాత మిత్రులంతా ఒకచోట చేరి చిన్ననాటి స్మృతులను నెమరవేసుకున్నారు.కేవలం విందు వినోదాలకే పరిమితం కాకుండా, తమ బ్యాచ్‌లో ఆర్థిక ఇబ్బందులు ఎదు ర్కొంటున్న కుటుంబా లకు అండగా నిలవాలని ఈ సందర్భంగా వారు ఒక గొప్ప నిర్ణయం తీసు కున్నారు. సభ్యులు స్వచ్ఛందంగా సేక రించిన నిధుల నుండి ఒకరికి రూ. 50,000, మరొకరికి రూ. 20,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. అలాగే అనారోగ్య సమస్యలతో బాధ పడు తున్న గికురి అంజయ్య కాచిరెడ్డి పల్లికు రూ. 25,000 అందజేసి మాన వత్వాన్ని చాటుకున్నారు. వీరి స్ఫూర్తితో వీరబత్తిని గంగాసాగర్ (శివతేజ ఆన్లైన్ సెంటర్ పూడూర్)తన మిత్రుల సహకారంతో అదనంగా మరో రూ. 25,000 సహాయం అందించడం విశేషం. స్నేహం అంటే కలిసి తిరగడమే కాదు, కష్టంలో చేయూత నివ్వడం కూడా అని చాటిచెప్పిన ఈ యువతను గ్రామ స్తులు, పాఠశాల ఉపాధ్యాయులు ప్రశం సహించారు.

# గ్రామసభలు సక్సెస్ చేయండి



మొదటి పేజీ తరువాయి..

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఏప్రిల్ 2న జిల్లాలో గ్రామసభలు విజయవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామసభల నిర్వహణ. విజయవంతానికి చేపట్టవలసిన ప్రణాళికపై ఎంపీడీవోలు, ఎంపీవోలు, హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 2న గ్రామసభలు ప్రశాంతమైన వాతావరణంలో విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ వివరించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలను వెల్లడించాలన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, ఆరోగ్యశ్రీ సన్నబియ్యం, రేషన్ కార్డుల పంపిణీ తదితర పథకాలపై అవగాహనకల్పించాలన్నారు. దీంతోపాటు కొత్తగా ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విద్యా వైద్యానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు, మహిళా శిశు సంక్షేమానికి అమలు చేస్తున్న కార్యక్రమాలను గురించి ప్రజలకు వివరించాలని అన్నారు. లబ్ధి పొందిన ప్రజల అభిప్రాయాలను గ్రామసభ ముందుంచాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులు గ్రామసభల్లో తప్పనిసరిగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు.అధికారులంతా ప్రత్యేక శ్రద్ధతో ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జడ్పీ సీఈవో శ్రీనివాస్, డిపిఓ జగదీశ్వర్, డి ఆర్ డి ఓ శ్రీధర్, గృహ నిర్మాణ శాఖ పిడి శ్రీనివాసు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చామనపల్లి హత్య కేసులో 15 మందికి యావజ్జీవ శిక్ష

మొదటి పేజీ తరువాయి..



**కేసు వివరాలు:**

2019, ఏప్రిల్ 19వ తేదీన చామనపల్లి గ్రామ పొలిమేరలో ఈ దారుణం జరిగింది. గ్రామ మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడిగా ఉన్న బోజ్జ తిరుపతి (48), చేపల వేటకు సంబంధించి నిందితులను సభ్యత్వం నుండి తొలగించారనే కక్షతో ఈ హత్య జరిగింది. నిందితులైన మయాకల ధర్మరాజం (ఎ1) మరియు ఇతర 14 మంది సభ్యులు పథకం ప్రకారం తిరుపతిపై రాళ్లతో దాడి చేసి, తువాలుతో గొంతు నులిమి అత్యంత దారుణంగా హత్య చేశారు.మృతుడి భార్య బోజ్జ సమత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**శిక్ష పడిన వారు:**

ఈ కేసులో మయాకల ధర్మరాజం, మయాకల రాములు, మయాకల పోచయ్య, మయాకల కొమురయ్య, మయాకల అంజయ్య, మయాకల వెంకటేశం, మయాకల నవీన్, మయాకల ప్రవీణ్, మయాకల శ్రీనివాస్ (కొమురయ్య కుమారుడు), మయాకల శ్రీనివాస్ (రాములు కుమారుడు), మయాకల సంపత్, మయాకల లచ్చయ్య, మయాకల సత్తయ్య, మయాకల శ్రీనివాస్ (వెంకటేశం కుమారుడు), మరియు మయాకల వెంకట్రాజంలకు శిక్ష పడింది.

**పోలీసుల కృషి:**

కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసిన నాటి కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ కె. శశిధర్, ప్రస్తుత ఎస్‌హెచ్ఓ ఏ. నిరంజన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. ప్రతాప్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ (జమా) ఎన్. రాజేందర్, మరియు సి.ఎం.ఎస్ ఏఎస్ఐ ఎం. సత్తయ్యలను సీపీ ప్రత్యేకంగా అభినందించారు. శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాలను కోర్టు ముందు ప్రవేశపెట్టి నిందితులకు శిక్ష పడేలా చేయడంలో వీరు

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

# తెర్లుమద్ది గ్రామంలో రైతులకు ఉచిత కూరగాయల విత్తనాల పంపిణీ



**ముస్తాబాద్ మార్చి 31 (విజన్ ఆంధ్ర):**

రాజన్న సిరిసిల్ల జిల్లా తెర్లుమద్ది గ్రామంలో రైతులకు ప్రోత్సాహకంగా ఉచిత కూరగాయల విత్తనాలను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ బైతి దుర్గమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ ద్వారా మొత్తం 86 మంది రైతులకు విత్తనాలు అందజేశారు.వేసవి కాలంలో కూరగాయల కొరతను దృష్టిలో ఉంచుకొని రైతులకు టమాటా, బెండకాయ, మిర్చి, తోటకూర, పాలకూర విత్తనాలను పంపిణీ చేశారు. ఈ విత్తనాలు రైతులకు ఉపయుక్తంగా మారి, గ్రామంలో కూరగాయల ఉత్పత్తి పెరగడానికి దోహదపడతాయని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి గోవర్ధన్, వ్యవసాయ శాఖ అధికారి అనూష, ఏఈఓ నరేష్, గ్రామ కార్యదర్శి సౌజన్య పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు బద్ధ రాములు, చిర్రం మహేష్, నీతేట్ల రూప, కొమ్మెట రాజు, అంతడుపుల మంజుల దేవయ్య, కొమ్మెట రాజలింగయ్య, కొండం విష్ణు, జంపెల్లి తిరుపతి, గోక దివ్య--స్వామి, మామిండ్ల కనకవ్వ--శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.గ్రామానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వేసవి కాలంలో రైతులకు ఉపయోగపడేలా విత్తనాలు అందజేసినందుకు సర్పంచ్ బైతి దుర్గమ్మను రైతులు అభినందించారు

# ఏళ్ల తరబడి ఉన్న సమస్యకు పరిష్కారం

**- అంగన్వాడి కేంద్రానికి టాయిలెట్స్ మంజూరుకు కృషిచేసిన 13వ వార్డు కౌన్సిలర్ పుణ్య బాబు**



**హుజురాబాద్. మార్చి31, (విజన్ ఆంధ్ర):**

హుజురాబాద్ పురపాలక సంఘం 13వ వార్డు పరిధిలోని అంగన్వాడి కేంద్రానికి ఏళ్ల తరబడి టాయిలెట్స్ లేక అంగన్వాడి కేంద్రానికి వచ్చే విద్యార్థులకు మరియు బాలింతలకు ఇబ్బందిగా ఉన్నందున ఇటీవల అంగన్వాడి టీచర్స్ ఈ సమస్యను 13వ వార్డు కౌన్సిలర్ సందమల్ల పుణ్యబాబు 12వ వార్డు కౌన్సిలర్ రవీందర్ రావు దృష్టి కి తీసుకురాగా ఈ సమస్యను హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ సుహాసిని కి మరియు కమిషనర్ కి సమస్యను తెలుపగా వారు ప్రత్యేక చొరవ తీసుకొని కరీంనగర్ అంగన్వాడి సిడిపిఓ ద్వారా అంగన్వాడీ కేంద్రాలకు టాయిలెట్స్ మంజూరు చేయించడం జరిగినది, మంజూరు అయిన టాయిలెట్స్ కు మంగళ వారం రోజున ముగ్గు పోసి పనులు మొదలు పెట్టడం జరిగిందని కౌన్సిలర్ పుణ్య బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ రవీందర్ రావు ,మున్సిపల్ ఏఈ సుధాకర్ రెడ్డి ,వార్డు ఆఫీసర్ నాగరాజు,అంగన్వాడీ టీచర్స్ మరియు కాంట్రాక్టర్ తిరుమల్ పాల్గొన్నారు

# చికెన్ వ్యాపారుల పై కంపెనీల దౌర్జన్యం...

## రాష్ట్ర వ్యాప్త బంద్ పిలుపుకు కరీంనగర్‌లో సంపూర్ణ మద్దతు

**కరీంనగర్, మార్చి 31 (విజన్ ఆంధ్ర)**

తెలంగాణ రాష్ట్ర చికెన్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ ఇచ్చిన బంద్ పిలుపుకు కరీంనగర్ జిల్లా చికెన్ సెంటర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. కంపెనీలు మార్జిన్ ఇవ్వకుండా వ్యాపారులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయనే ఆరోపణలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు.బుధవారం జరిగిన సమావేశంలో సంఘం అధ్యక్షుడు ఎండి నవాబ్ మాట్లాడుతూ, “మార్టిన్ (మార్జిన్) ఇవ్వని కొన్ని కంపెనీలు తమ దౌర్జన్యాన్ని కొనసాగిస్తూ చిన్న వ్యాపారులను నష్టాల్లోకి నెడుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో లాభాలు రావడం దూరంగా ఉండగా, వ్యాపారం కొనసాగించడమే కష్టంగా మారింది” అని ఆవేదన వ్యక్తం చేశారు,ఈ అన్యాయానికి నిరసనగా ఏప్రిల్ 1, 2026 నుండి చికెన్ సరఫరా వ్యవస్థలో మార్పులు చేపడుతూ, కంపెనీలు విధించిన తక్కువ మార్జిన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర శాఖ బంద్‌కు మద్దతు తెలుపుతున్నట్లు వెల్లడించారు. వ్యాపారుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, సరైన మార్జిన్ విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.చికెన్ వ్యాపారులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని సంఘం నాయకులు స్పష్టం చేశారు. త్వరలో కార్యాచరణ చేపట్టి కరీంనగర్ లో చికెన్ షాపులు బంద్ పై నిర్ణయం తీసుకుంటమన్నారు.ఈ సమావేశంలో ఎస్.వి. రాంరెడ్డి, ఉపాధ్యక్షులు ఎం.డి. యునస్, బాలాజీ, జాయింట్ సెక్రటరీ రహీం తదితరులు పాల్గొన్నారు



# సీఐడీ నోటీసులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆగ్రహం



**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో చీఫ్ మార్చి 31, విజన్ ఆంధ్ర:**

: తనకు సీఐడీ నోటీసులు అందడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఎక్స్ వేదికగా స్పందిస్తూ, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాననే కారణంతోనే తనపై చర్యలు తీసుకుంటున్నారని ఆరోపించారు. "నన్ను లక్ష్యంగా చేసుకుని ఎన్ని కేసులైనా పెట్టండి, నోటీసులు ఇవ్వండి. కానీ నా కుటుంబాన్ని, పార్టీ సభ్యులను ఈ వివాదాల్లోకి లాగడం ఎంతవరకు న్యాయం?" అని ప్రశ్నించారు. తాను ఎలాంటి తప్పు చేయకపోయినా కావాలనే వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీఎన్ని నోటీసులు ఇచ్చినా, ఎన్ని బెదిరింపులకు గురిచేసినా తాను వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇది తన వ్యక్తిగత పోరాటం కాదని, ప్రజల కోసం చేస్తున్న పోరాటమని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు తాను ప్రశ్నిస్తూనే ఉంటానని హెచ్చరించారు.

ప్రశ్నించే గొంతును అధికార బలంతో అణచివేయలేరని, ప్రజల పక్షాన తన పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆయన తెలిపారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు సహజమని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, జనవరి 29న హుజూరాబాద్ నియోజకవర్గం వీణవంకలో జరిగిన మినీ మేడారం జాతర సందర్భంగా పోలీసులతో వాగ్వాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనలో కరీంనగర్ పోలీస్ కమిషనర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన సీఐడీ అధికారులు, ఏప్రిల్ 4న విచారణకు హాజరుకావాలని పాడి కౌశిక్ రెడ్డికి నోటీసులు జారీ చేశారు. కేసుకు సంబంధించిన అంశాలపై విచారణ కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు

# పేదలకు ఆసరగా పెద్దపల్లి ఆస్పత్రి

## - ఆధునిక పద్ధతుల్లో విజయవంతమైన శస్త్రచికిత్సలు



**పెద్దపల్లి మార్చి31, విజన్ ఆంధ్ర:**

జమ్మికుంట మండలానికి చెందిన 50 సంవత్సరాల ఒక మహిళ, సిపిడిఓ కార్యాలయంలో సూపర్వైజర్‌గా పనిచేస్తూ, గత కొన్ని రోజులుగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతుండగా డి డబ్ల్యు ఓ పెద్దపల్లి గారు స్పందించి, మాతా శిశు ఆసుపత్రిలో ఆధునిక సదుపాయాలు మరియు నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉన్నారని జిల్లా ఆసుపత్రి పెద్దపల్లికి వెళ్లాలని సూచించారు.అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించగా గర్భాశయంలో గడ్డ ఉన్నట్లు గుర్తించారు.

ఇదే సమయంలో, చికురాయి (పెద్దపల్లి జిల్లా)కు చెందిన 42 సంవత్సరాల మరో మహిళ కూడా తీవ్రమైన రక్తస్రావంతో జిల్లా ఆసుపత్రికి చేరుకున్నారు. ఇద్దరు పేషెంట్లను పరిశీలించిన అనంతరం, నిపుణులైన వైద్యుల బృందం ఆధునిక వైద్య పద్ధతిలో హిస్టరెక్టమీ (గర్భాశయ తొలగింపు) శస్త్రచికిత్సను ఈరోజు విజయవంతంగా నిర్వహించి గడ్డలను తొలగించారు.

ఓదెలకి చెందిన 32 సంవత్సరాల మహిళకు తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి రావడం జరిగింది. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేసుకోగా గాల్ బ్లాడర్ నెక్ లో స్టోన్ ఉంది అని కనుక్కోవడం జరిగింది. అధునాతన పద్ధతిలో లాప్రోస్కోపిక్ కోలిసిస్టెక్టమీ ఆపరేషన్ ను మరియు టుబెక్టమి విజయవంతంగా నిర్వహించడం జరిగింది. మరియు నిమ్మనపల్లి కి చెందిన 55 సంవత్సరాల మహిళ తీవ్రమైన కుడివైపు కడుపునొప్పితో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చింది పరీక్షలు చేసుకోగా గాల్ బ్లాడర్ నెక్ లో స్టోన్ ఉంది అని కనుక్కోవడం జరిగింది. సదరు పేషెంటుకు కూడా అధునాతన పద్ధతిలో లాప్రోస్కోపిక్ కోలిసిస్టెక్టమీ ఆపరేషన్ ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

ఇట్టి సర్జరీల లో పాల్గొన్న వైద్యుల బృందం లాప్రోస్కోప్ సర్జన్ డాక్టర్ అమర సింహా రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ సాయి ప్రసాద్, గైనకాలజిస్ట్ డాక్టర్ అనసూయ, డాక్టర్ మీరాజ్, డాక్టర్ రవళిక మరియు అనేస్తేషియా డాక్టర్ స్వాతి, డాక్టర్ భవాని. ఈ ఆపరేషన్ లలో సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ గారు కూడా పాల్గొన్నారు. మరియు ఈ నాలుగు సర్జరీలు చేసిన వైద్య బృందాలను, ూ సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ గారు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అదేవిధంగా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం సేవలు, 2 డి ఎకో సేవలు, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ సేవలు మరియు రూట్ కెనాల్ సేవలను ఉపయోగించుకోవాలని, మరియు ఈ సేవలలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనచో నేరుగా సూపరింటెండెంట్ గారిని కలవచ్చు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ గారు ఒక ప్రకటనలో తెలిపారు

ఈ సందర్భం గా ప్రజలందికి సూపరింటెండెంట్ గారు చేయు విజ్ఞప్తి ఏమనగా వారికి సంబందించిన పేషెంట్ హాస్పిటల్ లో ఉన్న సమయం లో సానిటేషన్ గురించి గాని, వాష్ రూమ్ శుభ్రత గురించి గాని ఎవరైనా డబ్బులు అడిగినా గాని మరియు ఏ ఇతర సమస్య ఉన్నా కూడా నర్సింగ్ సూపరింటెండెంట్ ని, =మీాని, నేరుగా సూపరింటెండెంట్ గారిని సంప్రదిశీచగలరు లేని యెడల ఫిర్యాదులను కంప్లైంట్ బాక్స్ లో ఇవ్వవచ్చు, వారి సమస్యని వెంటనే పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తాం అని సూపరింటెండెంట్ గారు తెలియచేయడమైనది మరియు ప్రభుత్వ ఆసుపత్రి లో అన్ని రకముల సేవలు ఉచితం ఎవ్వరికి లంచం ఇవ్వరాదు అని తెలియచేసారు.